RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 20.12.2024 | సంపుటి : 11 సంచిక : 157 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన నోటీసు

తిరస్కరణ!

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై విపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన నోటీసు తిరస్కరణకు గురైనట్టు సమచారం. ఎగువ సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ దీనిని తిరస్కరిం చినట్లు సంబంధిత వర్గాలు

మిగతా 2లో..

జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ఐదుగురు మిలిటెంట్ల హతం

శ్రీనగర్(జనంసాక్షి): జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం

మిగతా 2లో..

మాపై విచారణ జరపండి: హరీశ్... ఓకే అన్న సీఎం

ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

దర్యాప్తుకు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి): ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెటారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి

మిగతా 2లో..

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు రెండేళ్లలో పూర్తి : మంత్రి ఉత్తమ్ 2లో

కవులు,కళాకారుల స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం 3లో

'హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మా అప్పులు మీరు చేసిన అప్పుల

వడ్డీలకే సరిపోతున్నాయి

- గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఆర్థిక పరిస్థితి పెనుభారం :డిప్యూటి సిఎం భట్టి
- అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారు.. నాపై వస్తున్న ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం: హరీశ్
- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు
- సమాచారం లేకుండా ఆర్థికస్థితిపై చర్చ పెట్టారని విపక్షాల ఆక్షేపణ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు

మిగతా 2లో..

ఈ-కార్ రేసులో

ఏ1గా కేటీఆర్

- ఏ2గా అర్వింద్ కుమార్
- రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతకు బిగుస్తున్న ఉచ్చు
- రూ.55 కోట్ల అవినీతిపై ఏసీబీ కేసు

హైదరాబాద్(జనంసాక్షి): ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా

మిగతా 2లో..

మార్చి 21 నుంచి 'ఏది' పరీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. మార్చి 21 ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22(శనివా రం) సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్),

మిగతా 2లో..

ఫెడ్ దెబ్బకు 'రూపాయి' డీలా

- డాలర్‌తో పోలిస్తే రూ.85కు చేరిన విలువ
- దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం
- ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి.

ముంబయి(జనంసాక్షి): మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 సాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కోంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు

మిగతా 2లో..

అంబేద్కర్‌ను అవమానిస్తావా?

అమిత్‌షా రాజీనామా చెయ్..

- పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం
- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బీజెపి
- తోపులాటలో ఇద్దరు ఎంపీలకు గాయాలు
- నీలిరంగు దుస్తులు ధరించి, అంబేద్కర్ చిత్రపటాలతో కాంగ్రెస్ నాయకుల నిరసన
- అంబేద్కర్ అంశంపై దేశవ్యాప్త ఉద్యమం చేస్తాం
- రాహుల్‌తో కలిసి మీడియా సమావేశంలో ఖర్గే వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి

మిగతా 2లో..

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి 2లో

- రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనలు
- అసెంబ్లీ ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతల ధర్నా
- తమకు దేవుడికన్నా ఎక్కువేనన్న టీపీసీసీ చీఫ్

'బలగం' మొగిలయ్య

కన్నుమూత

కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన ప్రముఖ జానపద కళాకారుడు

హైదరాబాద్(జనంసాక్షి): 'బలగం' సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య (67) కన్నుమూశారు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కిన బలగం

మిగతా 2లో..

ఉద్యమకారులం .. కేసులకు భయపడం

నేను ఏ తప్పు చేయలేదు

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో చర్చ పెట్టాలి.. అన్ని వాస్తవాలు వివరిస్తా..

మీడియా సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి) ఫార్ములా ఈ రేసింగ్ ప్రమోటర్లు గతేడాది డిసెంబర్ 13న సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిశారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. వచ్చే మూడేండ్లు రేసింగ్ నిర్వహిస్తామంటూ దాన కిశోర్‌కు ఆల్బర్టో లేఖ రాశారు. మరోసారి నిర్వహణపై డిసెంబర్ 21 లోపు స్పష్టత ఇవ్వాలని మెయిల్ పెట్టారు. రేసింగ్ రద్దు అయిపోగానే ఎఫ్ఎంఎస్ వాళ్లు రూ. 74 లక్షలు చెల్లించారు.

మిగతా 2లో..

మంచినీళ్లు మహాప్రభో..

గుక్కెడు తాగునీరు కూడా ఇవ్వకుండా గాజాలో మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయెల్.. అమెరికా సంస్థ హెచ్ఆర్‌డబ్ల్యూ ఆరోపణ

గాజాస్ట్రిప్(జనంసాక్షి): సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. వైమానిక, భూతల దాడులతో హమాస్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్.. తాగునీటిని కూడా అడ్డం పెట్టుకొని గాజాలో మారణహోమం సృష్టిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. గాజాలోని పాలస్తీనియన్లకు సరిపడా తాగునీరు అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడుతోందని అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్ఆర్‌డబ్ల్యూ) ఆరోపించింది. అంతర్జాతీయ సమాజం ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించినప్పుడే సమస్య పరిష్కారమవుతుందని పేర్కొంది. 2023 అక్టోబరులో ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన నాటి నుంచి గాజాస్ట్రిప్‌లో చోటు చేసుకున్న పరిణామాలపై హెచ్ఆర్‌డబ్ల్యూ గురువారం ఓ నివేదిక విడుదల చేసింది. దాడులు ప్రారంభమైన నాటి నుంచే అక్కడి పాలస్తీనియన్లకు సరిపడా నీరు అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడుతోందని నివేదికలో పేర్కొంది. గాజాలోని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఇజ్రాయెల్ నుంచే పైప్ లైన్ ద్వారా నీరు రావాలి. తాజా పరిస్థితుల నేపథ్యంలో నీటికి కోత విధిస్తూ ఇజ్రాయెల్ పరోక్షంగా పాలస్తీనియన్లపై ప్రతీకారం తీర్చుకుంటోంది."గాజాలోని పాలస్తీనియన్లకు సరిపడా తాగు నీరు అందకుండా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటోంది" అని పశ్చిమాసియా హెచ్ఆర్‌డబ్ల్యూ డైరెక్టర్ లామా ఫకి వెల్లడించారు. ఇజ్రాయెల్ నీటి కొరత ఎలా సృష్టిస్తోందన్న దానిపై 184 పేజీల నివేదికను వెలువరించారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీల ద్వారా మానవతా సాయం కింద గాజా స్ట్రిప్‌లోని ప్రజలకు అందించే మంచినీటి పరికరాలను కూడా ఇజ్రాయెల్ అడ్డుకుంటోంది. గాజాలో దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ ఇదే

మిగతా 2లో..

మళ్లీ హైడ్రా దూకుడు

అల్కాపురి టౌన్‌షిప్‌లో అక్రమ షట్టర్ల కూల్చివేత

హైదరాబాద్,డిసెంబర్19(జనంసాక్షి): అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్‌ను అధికారులు తొలగించారు . రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు

మిగతా 2లో..

కేబినెట్ అనుమతి లేకుండా జీవోలు ఎలా వచ్చాయి ?

'కాళేశ్వరం'పై విచారణలో స్మితా సబర్వాల్‌ను ప్రశ్నించిన పీసీ ఘోష్ కమిషన్

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులపై ప్రశ్నలు అడిగింది. క్యాబినెట్ అనుమతి లేకుండానే జీవోలు వచ్చాయా అని ప్రశ్నించింది. కమిషన్ ప్రశ్నలకు స్మితా సభర్వాల్ తెలియదని సమాధానమిచ్చారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల అనుమతులకు సంబంధించి ఆయన్ను ప్రశ్నలు అడిగారు. తాను బాధ్యతలు స్వీకరించక ముందే బ్యారేజ్‌ల నిర్మాణం పూర్తయిందని సోమేశ్ కుమార్ బదులిచ్చారు. వాటి అనుమతులు, క్యాబినెట్ తీర్మానాల గురించి తనకు తెలియదన్నారు. ఇతర శాఖల గురించి ఆయన ప్రస్తావించగా... కేవలం బ్యారేజ్‌ల గురించి మాత్రమే చెప్పాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సూచించింది.

పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ..

విద్యార్థికి పాముకాటు

ఆస్పత్రిలో బాలుడికి చికిత్స

జగిత్యాల(జనంసాక్షి): జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. గురువారం ఉదయం ఎనిమిదో తరగతి చదువుతున్న

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
20.12.2024

ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించ బోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం : హరీశ్‌రావు

మెస్ ఛార్జీలు, రైతు బీమా, వ్యవసాయ యంత్ర పరికరాలకు డబ్బులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్ విసిరారు. రాష్ట్ర రుణాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఛాలెంజ్ వేస్తున్నా.. భట్టి విక్రమార్క మాటల్లో నిజాయితీ ఎంత ఉందంటే.. నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో భట్టి మాటల్లో నీతి అంత ఉంది. ఉట్టిఉట్టిగా మాట్లాడట్లేదు. రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో ఇస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం. ఒక వేళ ఇచ్చి ఉంటే భట్టి విక్రమార్క రాజీనామా లేఖను సీదా గవర్నర్ గారికి ఇస్తారా..? అని స్పీకర్ ద్వారా హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరము రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేండ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేండ్లలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేండ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతోంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడింది. కానీ కొన్ని పాత అప్పులను కూడా ఈ ప్రభుత్వం మా ఖాతాలో వేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అప్పులను మేం చేసినట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది రూ. 4.17 లక్షల కోట్ల అప్పు మాత్రమే అన్నారు.

మా అప్పులు మీరు చేసిన అప్పుల వడ్డీలకే సరిపోతున్నాయి

వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు రెండేళ్లలో పూర్తి చేస్తాం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ.22 కోట్లు విడుదల చేస్తామన్నారు.అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు.

'బలగం' మొగిలయ్య కన్నుమూత

సినిమా క్లైమాక్స్‌లో మొగిలయ్య భావోద్వేగభరితమైన పాట పాడి ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నారు. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఆయనకు గుర్తింపు వచ్చింది. కొన్ని రోజులుగా మొగిలయ్య కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మొగిలయ్య చికిత్స కోసం ప్రముఖ నటుడు చిరంజీవి, బలగం దర్శకుడు వేణు ఆర్థికసాయం చేశారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని సంరక్ష ఆస్పత్రికి ఆయన్ను తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నేడు కన్నుమూశారు ఇటీవల మొగిలయ్య కుటుంబానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రూ.లక్ష ఆర్థికసాయం చేశారు. పొన్నం సత్తయ్య అవార్డు అందుకున్న మొగిలయ్య దంపతులకు ఇల్లు నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మొగిలయ్య మరణంతో ఆయన స్వగ్రామం దుగ్గొండిలో విషాదఛాయలు అలుముకున్నాయి. 'బలగం' దర్శక నిర్మాతలు వేణు, దిల్ రాజు సంతాపం వ్యక్తం చేశారు.

ఫెడ్ దెబ్బకు 'రూపాయి' డీలా

పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి.

అమిత్‌షాను భర్తరఫ్ చేయాలి

హైదరాబాద్(జనంసాక్షి):అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్థరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని పిసిసి చీఫ్ అన్నారు. ఈ ఆందోళనలో మంత్రి పొన్నంతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అంబేద్కర్..అంబేద్కర్. . అంబేద్కర్ అని అనడం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది.. అంబేద్కర్ పేరు కంటే.. దేవుడి పేరు స్మరించినా స్వర్గానికి వెళ్లేవారు అంటూ రాజ్యసభలో అమిత్ చేసిన వ్యాఖ్యలు గత రెండు రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను నిండు సభలో అమిత్ షా అవమానించారని.. ఆయన వెంటనే రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగాయి. గురువారం కూడా పార్లమెంట్ భవనం ముందు కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీల ఎంపీల పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకుని జై భీం.. జై జై భీం నినాదాలతో ఎంపీలు హోరెత్తించారు.

రాహుల్ గాంధీపై భాజపా కేసు

ఖండించిన కాంగ్రెస్..

న్యూఢిల్లీ(జనంసాక్షి):కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీపై భాజపా కేసు పెట్టింది. పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్ గాంధీ తోయడం వల్లే తమ ఇద్దరు ఎంపీలు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనపై కమలం పార్టీ ఫిర్యాదు చేసింది."మా పార్టీ రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాడి చేయడం, దాడికి ప్రేరేపించారని ఫిర్యాదులో పేర్కొంది. నిరసన సమయంలో ఏం జరిగిందో ఎంపీలు ఇప్పటికే చెప్పారు" అని భాజపా నేత అనురాగ్ ఠాకూర్ గురువారం వెల్లడించారు. "ఇలాంటి వైఖరి ఆమోదయోగ్యమైందికాదు. అలాగే నేరపూరితమైంది కూడా. అందుకే ఈ రోజు మేమంతా వచ్చి ఫిర్యాదు చేశాం. పార్లమెంట్‌లోకి శాంతియుతంగా ప్రవేశించేందుకు భద్రతా సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించారు. ఆ దారిలో వెళ్లాలని పదేపదే అభ్యర్థించారు. కానీ రాహుల్ మాత్రం ఆ అభ్యర్థనను తిరస్కరించారు" అని మరో ఎంపీ బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే భాజపా ఈ ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. "అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు చేశారు. అలాగే అదానీ అంశంపై వారు చర్చ జరపాలనుకోవడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ చిత్తశుద్ధిని దురుద్దేశపూర్వకంగా కించపరిచే యత్నమని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే అధికార, విపక్ష ఎంపీల మధ్య తోపులాట జరుగుతుంటే.. భద్రతాసిబ్బంది జోక్యం చేసుకోకపోవడం చిత్రంగా ఉందని, ఎటువంటిపక్షపాతం లేకుండా స్పీకర్ ఈ ఘటనపై దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, ప్రాంగణంలో జరిగిన ఘటనలో అధికార పక్షం ఎంపీల కారణంగా తమకూ గాయాలు అయ్యాయంటూ కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆరోపిస్తున్నారు.

నాపై భౌతికదాడి జరిగింది

బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల కింద పడిపోయా

- మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంట్ ఆవరణలో గురువారం బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగింది. ఆ ఘటనలో బీజేపీ ఎంపీలు గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల.. తాను కూడా కింద కూలినట్లు కాంగ్రెస్ ఎంపీ, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. బీజేపీ ఎంపీలు మకర ద్వారం వద్ద తనపై భౌతిక దాడి చేసినట్లు ఆరోపించారు. ఆ సమయంలో తన మోకాళ్లకు గాయమైనట్లు పేర్కొన్నారు. ఆ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని ఆయన స్పీకర్‌ను కోరారు.

అంబేడ్కర్‌ను అవమానిస్తావా!

పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు. కాగా పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చన్నారు.

పెద్దపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని కరిచిన పాము

యశ్వంత్ అనే విద్యార్థిని పాము కాటేసింది. దీంతో స్కూల్ ప్రిన్సిపల్ అతడిని కోరుట్ల దవాఖానకు తరలించారు. బుధవారం ఇదే స్కూల్‌లో ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచిన విషయం తెలిసిందే. యశ్వంత్ ఉదయం నిద్రలేచేసరికి కాలుకు గాయమై ఉంది. దురదలు రావడంతో విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పాడు. దీంతో యశ్వంత్‌ను కోరుట్ల పట్టణంలోని దవాఖానకు తరలించారు. అక్కడ టెస్టులు చేయగా పాము కాటేసినట్లు తేలింది. ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాలలో పాములు ఆరుగురిని కాటేశాయి. వారిలో ఇద్దరు మృతి చెందారు. వరుస పాము కాటు ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన నోటీసు తిరస్కరణ..!

పేర్కొన్నాయి. అది వాస్తవ ప్రాతిపదికన లేదని, చట్టబద్ధమైన ఆందోళన కంటే ప్రచారం పొందడమే లక్ష్యంగా కనిపించిందని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిపాయి. ధన్‌ఖడ్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష నేతలను ఆయన లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆమ్‌ఆద్మీతో సహా పలువురు ఇండియా కూటమి నేతలు దీనికి మద్దతిచ్చారు.పార్లమెంట్ ప్రవేశ ద్వారం వద్ద మహిళా ఎంపీలని కూడా చూడకుండా రాహుల్ గాంధీ నెట్టేశారంటూ కేంద్రమంత్రులు జేపీనడ్డా, కిరణ్ రిజిజు చేసిన ఆరోపణలపై ఎగువసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి సభ ప్రారంభంకాగానే రాహుల్ గురించి మంత్రులు ఆరోపణలు చేశారు. అలాగే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అధికార, విపక్ష ఎంపీల నిరసనలతో సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో సభ రేపు ఉదయానికి వాయిదా పడింది.

మంచినీళ్లు మహాప్రభో..

అదునుగా అక్కడి నీటి సరఫరా వ్యవస్థలను నాశనం చేస్తోంది. తద్వారా కృత్రిమ నీటి కొరతను సృష్టిస్తోంది. ఐడీఎఫ్ దళాలు భారీ వాటర్ స్టోరేజీలను, రిజర్వాయర్లను నాశనం చేయడమే ఇందుకు నిదర్శనం. ఇజ్రాయెల్ చర్యల కారణంగా గాజాలో ఇప్పటికే నీటి ఎద్దడి తారస్థాయికి చేరింది. గాజాలో సుమారు 2.3 మిలియన్ల మంది జీవిస్తున్నట్లు అధికారిక వర్గాల అంచనా. వీరందరికీ సరిపడా నీరు అందుబాటులో ఉండటం లేదు. 1948 నాటి ఒప్పందం ప్రకారం.. ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు. ఒక వేళ పాల్పడితే.. జాతి నిర్మూలన చర్యల కిందికే వస్తాయి. అక్టోబరు 7, 2023న హమాస్ జరిపిన మారణ హోమాన్ని సాకుగా చూపిస్తూ.. ఆత్మరక్షణ హక్కు తమకు ఉందంటూ నిబంధనలను ఇజ్రాయెల్ పదేపదే ఉల్లంఘిస్తోంది. తాజాగా హెచ్‌ఆర్‌డబ్ల్యూ విడుదల చేసిన నివేదికను కూడా వ్యతిరేకించింది.జాతి నిర్మూలన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తోందంటూ దక్షిణాఫ్రికా ఇటీవల అంతర్జాతీయ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై స్పందించిన ఐసీజే మానవతా సాయం కింద గాజాలోని ప్రజలకు ప్రాథమిక అవసరాలు తీర్చేలా చర్యలు చేపట్టాలని ఇజ్రాయెల్‌ను ఆదేశించింది.

ఈ కార్ రేసులో ఏ1గా కేటీఆర్

రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷-లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బ

కొలిక్కిరాని మధ్యమానేరు నిర్వాసితుల సమస్యలు

- పెండింగ్‌లో 4వేల దరఖాస్తులు
- గ్రామాల్లో దరఖాస్తులు తమకు ఇవ్వాలంటున్న ఓ పార్టీ నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (జనంసాక్షి) : మిడ్ మానేరు జలాశయంలో సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు పరిహారం అందడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది.సుమారు రెండు దశాబ్దాలు కావస్తున్న పరిహారం కోసం వేచి చూస్తూనే ఉన్నారు. ఓవైపు ప్రభుత్వ కార్యాలయాల్లో సుమారు 4000 దరఖాస్తులు పెండింగ్లో ఉండగా మరోవైపు ఓ పార్టీ నాయకులు గ్రామాల్లో తమకు దరఖాస్తులు ఇవ్వాలంటున్నారు. దీంతో నిర్వాహస్తులు అయోమయానికి గురవుతున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద మిడ్ మానేరు జలాశయాన్ని 2006 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.జలాశయ నిర్మాణంలో బోయినపల్లి మండలం కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లి, శాభాష్ పల్లి, వేములవాడ మండలంలోని రుద్రవరం, అనుపురం, కొడుముంజ, సంకేపల్లి,అప్పటి సిరిసిల్ల మండలంలోని చీర్లవంచ, చింతల్టన గ్రామాలతో పాటు ఇల్లంతకుంట మండలం కంది కట్కూర్ అనుబంధ గ్రామం గుర్రంవానిపల్లి ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల్లో సుమారు పదివేల 680 కుటుంబాలు ముంపునకు గురవుతున్నట్లు అధికారులు వీరి కోసం ఆర్అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసి మౌలిక వసదుపాయాలను కల్పించారు.నిర్వాస్తులు చేసుకునే వృత్తి ఆధారంగా కుటుంబ పరిహారం నిర్ణయించి ఒక్కో నిర్వాసితునికి 242 చదరపు గజాల ప్లాట్ ను ఆర్ అండ్ ఆర్ కాలనీలో అందించారు..

ఆనాటి అధికారుల నిర్లక్ష్యం.. నిర్వాసితులకు శాపం...

ప్రాజెక్టులో కోల్పోతున్న భూములను గెజిట్ ప్రచురించే సమయంలో అధికారుల నిర్లక్ష్యంతో వేలాదిమంది నిర్వాసితులకు పరిహారం అందకుండ పోయింది. గెజిట్ జాబితాలో పేర్లు తప్పిపోవడం నిర్వాసితుల పేర్లు తప్పుగా నమోదవడం,కూలీలను విద్యార్థులుగా, ఇతరులుగా నమోదు చేయడం వంటి తప్పులు దొర్లాయి. వీటిని సవరించాలంటూ 2008 నుంచి నిర్వాసితులు సంబంధిత ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇస్తూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారుతున్న నిర్వాసుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు..

పెండింగ్ 4000 దరఖాస్తులు..

నిర్వాసితులలో వారికి అందాల్సిన న్యాయమైన పరిహారం అందించాలని కోరుతూ ఆయా గ్రామాల్లో సుమారు 4000 దరఖాస్తులు ఆర్డీవో కార్యాలయానికి చేరాయి. ఇప్పటికే రెండు గ్రామాల్లో విచారణ చేపట్టిన అధికారులు మిగతా గ్రామాల్లో విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆర్డీవో రాజేశ్వర్ ప్రత్యేక దృష్టించారు..

తమకు తిరిగి దరఖాస్తులు ఇవ్వాలంటున్న ఓ పార్టీ నాయకులు ...

ముంపు గ్రామాల్లోని ఓ పార్టీ నాయకులు తమకు తిరిగి దరఖాస్తులు ఇవ్వాలని అలాగైతే పరిహారం వస్తుందంటూ ప్రచారం చేస్తూ నిర్వాసితుల వద్ద నుండి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెపుతున్నారు.మాకు దరఖాస్తులు ఇవ్వకపోతే సంబంధిత సెక్రటరీకి ఇవ్వాలంటూ సూచిస్తున్నారు. గతంలో అనేకసార్లు ఇచ్చిన దరఖాస్తులు ప్రస్తుతం ఆర్డిఓ కార్యాలయంలో ఉండి విచారణ కొనసాగుతున్న సమయంలో నాయకులు తిరిగి దరఖాస్తులు ఇవ్వాలని చెప్పడంతో నిర్వాసితులు అయోమయానికి గురవుతున్నారు.

పరిహారం వస్తె పర్సంటేజీలు ఇవ్వాలి..

గతంలో వచ్చిన దరఖాస్తుల పెండింగ్లో ఉంటున్న క్రమంలో ఓ పార్టీ నాయకులు మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ మీకు పరిహారం వస్తే మాకు పర్సంటేజీలు ఇవ్వాలంటూ బాహాటంగానే చెబుతున్నారని నిర్వాసితులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిర్వాసితుల సమస్యల పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

కవులు,కళాకారుల స్ఫూర్తితోనే

తెలంగాణ ఉద్యమం

- 'హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): చరిత్రలో ఎప్పుడూ గెలిచిన వాళ్లు రాసుకునేదే చరిత్రగా ఉంటోంది.. కానీ, పోరాటంలో అమరుల్కెన వారి గురించి కొంత నిర్లక్ష్యం, సమాచార లోపం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అది.. సాయుధ రైతాంగ పోరాటమైనా తొలి, మలి తెలంగాణ ఉద్యమమైనా.. సమిధల్కెన, అమరుల్కెన వారి చరిత్ర కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారి గురించే ఎక్కువ చర్చ జరుగుతోందన్నారు. చరిత్రకారులు వాస్తవాలను లిఖించకపోతే వారికి అన్యాయం జరగడంతో పాటు, సమాజానికి అసంపూర్తి సమాచారం చేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ కవులు, కళాకారులు తమ కలాలకు పదును పెట్టాలని, గళాలను విప్పాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 'హైదరాబాద్ బుక్ ఫెయిర్- 2024'ను గురువారం సాయంత్రం సీఎం ప్రారంభించి ప్రసంగించారు.''తెలంగాణ ఉద్యమంలో అనేక మంది కవులు, కళాకారులు మనకు స్ఫూర్తినిచ్చారు. మలిదశ ఉద్యమంలో అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న, బండి యాదగిరి, గూడ అంజయ్యలాంటి ఎంతో మంది కవులు వారి సాహిత్యం ద్వారా పోరాటాలను నిర్మించడమే కాకుండా మా లాంటివారు వేదికలపై మాట్లాడేందుకు ఎంతో స్ఫూర్తినిచ్చారు. ఇలాంటి పుస్తక ప్రదర్శన మన చరిత్రను భవిష్యత్ తరాలకు చేరవేసేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. నిజమైన చరిత్రను భావితరాలకు అందించే ఇలాంటి కార్యక్రమా లకు ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం ఇస్తుంది'' అని సీఎం ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, బుక్ ఫెయిర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికుల భవన స్థలం ఆక్రమించుకున్న వారిపై

చర్యలు తీసుకోవాలి

- కార్మిక భవనం పునర్ నిర్మించడానికి అండగా ఉంటా
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి) : అజంజాహి మిల్లు కార్మిక భవన నిర్మాణం ఆక్రమించుకున్న నేపథ్యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో అయన మాట్లాడుతుఅజంజాహి మిల్లు స్థలం అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం మరియు కలెక్టర్ తగు చర్యలు తీసుకోని వారి పై ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ డిమాండ్ డిమాండ్ చేశారు.అజంజాహి మిల్లు కార్మికుల పట్ల బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి వారికి అండగా ఉంది, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ స్థలంలో కార్మికులతోనే కలిసి కార్మిక భవనానికి కట్టడానికి నేనే మొదటి అడుగు వేస్తాను అన్నారు.ఈ రోజు మాజీ ఎమ్మెల్సీ స్పష్టత లేని మాటలు మాట్లాడటంలోనే అర్థం అయింది కార్మికుల స్థలం కార్మికుల పక్షానే ఉంది లేదా అని.కార్మికుల స్థలం లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చెప్పటాలని చూసిన ఊరుకునే ప్రసక్తే లేదు వారి పక్షాన కొట్లాడటానికి ఎక్కడికి అయినా ఎంతటికి అయినా సిద్ధం. కొందరు నాయకులు వారే దగ్గర ఉండి మరి తతంగం నడిపిస్తున్నారన్నారు. కొందరిని సూటిగా ప్రశ్నినిస్తున్న ఒక్కటే వర్ణం షాపింగ్ మాల్ ఎందుకు కూల్చారు. మళ్ళీ బేరం కుదిరింది అని ఇబ్బంది పెడుతలేరా,మరి ఇక్కడ కొబ్బరికాయ కొట్టారు బేరం కుదురాలేదూ లేదా ప్రతిపక్షలు ప్రజలు నుండి వ్యతిరేకత ఉందని పక్కకు పెడ్తున్నారా లేదా వ్యతిరేకత ఉందని దూరం సాగించే ప్రయత్నం చేస్తున్నారా అని మాజీ ఎమ్మెల్యే నరేందర్ ప్రశ్నించారు.ఏది ఏమైనా ఆ అజంజాహి మిల్లు స్థలం లో కార్మికుల ఎలాంటి చిన్న మోసం జరిగిన రానున్న రోజుల్లో ఎంతటి వారినైనా వదలే ప్రసక్తే లేదు బిఆర్ఎస్ పార్టీ పక్షాన కొట్లాడటానికి మేము సిద్ధంగా వున్నాం అని నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, రవి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్లు కుందారపు రాజేందర్, కొంతం తార మోహన్, ఆర్ టి ఆ మాజీ సభ్యులు గోరంట్ల మనోహర్, మహిళా నాయకురాలు సింగిరెడ్డి యశోద తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జెఎన్ఎస్‌లో స్టేట్ జిమ్నాస్టిక్స్ పోటీలు ప్రారంభం
- హాజరైన స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ శివసేన రెడ్డి

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 19 (జనం సాక్షి) : ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ లో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్ పోటీలను తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ శివసేనా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాస దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. సహనము, క్రమశిక్షణ, తదితర నైపుణ్యాలను క్రీడలు పెంపొందిస్తాయన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలు పండగ వాతావరణం లో జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో జిమ్నాస్టిక్స్ అనగానే ఓరుగల్లు గుర్తుకు వస్తుందన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కోచ్ లుగా, క్రీడాధికారులుగా పనిచేశారన్నారు. హనుమకొండ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలలో 15 జిల్లాల నుంచి 200 మంది బాలబాలికలు, 50 మంది అధికారులు పాల్గొంటున్నారని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం కాబోతుందన్నారు. గత 10 ఏళ్లలో స్పోర్ట్స్ కు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు క్రీడలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, చెడు వ్యసనాల వైపు మళ్లకుండా ఉంటారని అన్నారు. చదువులతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. క్రీడల్లో రాష్ట్రానికి దేశానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామ,మండల, జిల్లాస్థాయిలలో క్రీడలలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. క్రీడలలో తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలలో ఒకరు మాత్రమే విజయం సాధిస్తారని తెలిపారు. ముంబై నుంచి వచ్చిన క్రీడా అధికారులు క్రీడాకారులలో ని ప్రతిభను గుర్తిస్తారని అన్నారు. క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. చీఫ్ మినిస్టర్స్ కప్ జిల్లాస్థాయి పోటీలు ముగియగా ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎద్దు పొడిచి జీపీ వర్కర్ మృతి

మల్హార్, డిసెంబర్ 19(జనంసాక్షి) భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం ఎడ్లపల్లి గ్రామపంచాయతీ లో ఎంపిడబ్యూ వర్కర్ గా పనిచేస్తున్న గుర్రం సమ్మయ్య (60)యధావిధిగా గురువారం రోజున గ్రామం లోని చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లో డంపు చేసి పనులు ముగించుకొని,గ్రామ పంచాయతీకి వచ్చి ట్రాక్టర్ దిగి లోనికి వెళ్తుండగా ఒక ఎద్దు పొడవడం ద్వారా తీవ్ర రక్తస్రావానికి గురై గ్రామ పంచాయతీ ఆవరణలో ఆవరణంలోనే మృతి చెందాడు.ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరం అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 19 (జనంసాక్షి) : సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు అక్కడ కూడా ఇదే ప్రతిభ కనబరిచి పోటీలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై క్రీడాకారులతో చదరంగం పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సి.ఎం. కప్ -2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.

ఉత్తమ అధికారులకు అభినందన

- ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, డిసెంబర్19 (జనంసాక్షి) : జాతీయస్థాయిలో అవార్డులు సాధించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అభినందించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపికలను కలెక్టర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లాకు రెండు విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మున్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షిం చారు. అవార్డులు అధికారుల పనితీరుకు కొలమానమని తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎం ఎం. విజయలక్ష్మి, కొండా పూర్ గ్రామ గణపతి స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు నవాత్ లక్ష్మి, నిర్మల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు నేరెళ్ల ఉమ, వివోఏ దానిమెల సుజాత, అడ్డిగ బోసు, ఆర్.సంతోష్ కుమార్, పి. నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా తాటికొండ రాజ్ కుమార్ S/O. నాగలింగం, ఇంటిస్థలం ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ (1) 1255/1984, (2) 1094 /1988 నెంబర్లు గల ఇంటిస్థలం డాక్యుమెంట్ నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ బైక్‌పై వెళ్తుండగా జారిపోయినాయి. దొరికిన వాళ్ళు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు9000351664కు తెలుపగలరు.

PUBLIC NOTICE

That the General Public are hereby informed that my client Smt. Ghousia Begum W/o. Mohammed Eias, R/o. H.No.7-37/1, Venkat Ram Reddy Nagar, Near S.T.Boys High School, Medchal Village and Mandal, Medchal - Malkajgiri District, has lost Original Sale Deed vide document No. 7286 of 2019
dt: 14-05-2019 registered at S.R.O. Medchal on 16-12-2024 while she has proceeding on motor cycle from her house to concerned Bank situated at Medchal for obtaining loan and she got knowledge the same when she reached to Bank, and in spite of her best efforts she unable to trace it and it is lost beyond recovery, in case if it is traced out the above said Document by any person or persons hand over the same to me or my client. If anybody misused the above said document, they will be punished as per law.

**C.KRISHNA ADVOCATE
H.No. 5-237, Near Rathamshala Medchal Village and Mandal Medchal - Malkajgiri District, Mobile: 9848921353.**

సంఘీభావంతోనే మానవ మనుగడ సాధ్యం

మానవులు కలిసిమెలిసి పరస్పర సహకారమందించుకొంటూ సమిష్టిగా జీవించే నిర్దిష్ట సమూహాన్ని సమాజం అంటారు. విడిగా సాధ్యమయ్యే దానికంటే సమూహంగా సంఘీభావంతో ఎక్కువ ప్రయోజనాలను పొందొచ్చు. అందరు వ్యక్తులు మానవ కార్యకలాపాలను నిర్వహించవచ్చు. మానవ కార్యకలాపాలలో ప్రవర్తన, సామాజిక భద్రత, జీవనాధార చర్యలు ఉంటాయి. ఒక సమాజం నుండి వచ్చే ప్రజలు ఒకరికొకరు పరస్పర అనురాగం, అప్యాయతలను కలిగి ఉంటారు.

మానవ సంఘీభావ దినం : పేదరిక నిర్మూలనకు సంఘీభావ సంస్కృతిని, భాగస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడం ముఖ్యమని భావించిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 20వ తేదీని అంతర్జాతీయ మానవ సంఘీభావ దినంగా ప్రకటించింది. జనరల్ అసెంబ్లీ 2005 డిసెంబరు 22 న సంఘీభావం అనేది 21వ శతాబ్దంలో ప్రజల మధ్య సంబంధాలకు ఆధారమైన ప్రాథమిక, సార్వత్రిక విలువలలో ఒకటిగా గుర్తించింది. ఆ దిశగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 20 అంతర్జాతీయ మానవ సంఘీభావ దినంగా ప్రకటించాలని నిర్ణయించింది. పేదరికం, అసమానత, సామాజిక బహిష్కరణ వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సంఘీభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. సంఘీభావం అనే భావన శాంతి, మానవ హక్కులు, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి 2002లో ప్రపంచ సాలిడారిటీ ఫండ్ ఏర్పాటు పేదరికాన్ని ఎదుర్కోవడానికి, ప్రపంచంలోని అత్యంత దుర్బలమైన జనాభాకు మద్దతు ఇవ్వడానికి సమిష్టి చర్య అవసరాన్ని మరింత తెలిపింది. మనమందరం ఒకే మానవ కుటుంబంలో భాగమని గుర్తుచేసే ప్రత్యేక రోజు ఇది. కలిసి పనిచేయడం, ఒకరికొకరు సహాయం చేసుకోనే ప్రాముఖ్యతను మనకు బోధిస్తుంది. మనం సంఘీభవంతో కలిసిపని చేస్తే ఎలాంటి సమస్యనైనా, కష్టాలనైనా అధిగమించవచ్చు. ఈ రోజు సంఘీభావం ద్వారా సాధించిన విజయాలను జరుపుకోవడానికి, మరింత న్యాయమైన, సమానమైన ప్రపంచాన్ని నిర్మించడానికి తిరిగి కట్టుబడి ఉండటానికి ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది.

ఐక్యరాజ్యసమితి సంఘీభావ భావన : సంఘీభావం అనే భావన ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం నుండి దాని పనిని నిర్వచించింది. ఐక్యరాజ్యసమితి ఏర్పాటు శాంతి, మానవ హక్కులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రపంచ ప్రజలను, దేశాలను ఏకతాటిపైకి తెచ్చింది. ఈ సంస్థ దాని సభ్యుల మధ్య ఐక్యత, సామరస్యాల ప్రాథమిక ప్రాతిపదికపై స్థాపించబడింది. "అంతర్జాతీయ శాంతి, భద్రతను కాపాడటానికి" ఐక్యం కావడానికి దాని సభ్యుల సంఘీభావంపై ఆధారపడే సామూహిక భద్రత భావనలో వ్యక్తీకరించబడింది. మిలీనియం డిక్లరేషన్ లో సంఘీభావం అనేది 21 వ శతాబ్దంలో అంతర్జాతీయ సంబంధాల యొక్క ప్రాథమిక విలువలలో ఒకటిగా గుర్తించబడింది. దీనిలో ఎక్కువ ప్రయోజనం పొందే వారినుండి తక్కువ ప్రయోజనం పొందేవారు సహాయం పొందడానికి అర్హులు. పేదరికాన్ని నిర్మూలించడం, అభివృద్ధి చెందుతున్న దేశాలలో వారి జనాభాలోని పేద వర్గాలలో మానవ, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం. ఐక్యరాజ్యసమితి సుస్తిరాభివృద్ధి లక్ష్యాలయిన పేదరికం, అసమానతలు లేకుండా ప్రజలందరూ గౌరవంగా జీవించగలిగే ప్రపంచాన్ని సృష్టించడంపై దృష్టి సారించడానికి సంఘీభావం చాలా అవసరం. ప్రభుత్వాలు, పౌర సమాజం, వ్యక్తులు ప్రపంచ సవాళ్లను అధిగమించడానికి సహకారం కీలకమని గుర్తించి, ఈ లక్ష్యాలను సాధించడానికి సమిష్టి చర్య తీసుకోవాలని యుఎన్ ప్రోత్సహిస్తుంది. ప్రపంచీకరణ, పెరుగుతున్న అసమానతల సవాలు నేపథ్యంలో అంతర్జాతీయ సంఘీభావాన్ని బలోపేతం చేయడం తప్పనిసరి.

సాలిడారిటీ ఫండ్ : 2002 డిసెంబరు 20న వరల్డ్ సాలిడారిటీ ఫండ్ ను స్థాపించింది. ఇది ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ ట్రస్ట్ ఫండ్ గా ఫిబ్రవరి 2003 లో ఏర్పాటు చేయబడింది.

సంఘీభావం అంటే? : సమూహాలు లేదా వర్గాల ఐక్యతల భాగస్వామ్య ఆసక్తులు, లక్ష్యాలు, ప్రమాణాలు, సానుభూతులను అవగాహన చేసుకోవడమే సంఘీభావం. సంఘీభావం వ్యక్తులను తిరస్కరించదు. వ్యక్తులను సమాజానికి ప్రాతిపదికగా చూస్తుంది. మనుషులను ఒక్కటిగా కలిపే సమాజంలోని బంధాలను ఇది సూచిస్తుంది. ఈ పదం సాధారణంగా సామాజిక శాస్త్రం, ఇతర సామాజిక శాస్త్రాలలో అలాగే తత్వశాస్త్రం బయోఎథిక్స్ లలో ఉపయోగించబడుతుంది. ఇది కాథలిక్ సామాజిక బోధనలో, క్రైస్తవ ప్రజాస్వామ్య రాజకీయ భావజాలంలో ఒక ముఖ్యమైన భావన. దాతృత్వ భావనతో దగ్గరి సంబంధం ఉన్నప్పటికీ సంఘీభావం కేవలం వ్యక్తులకు సహాయపడటానికి కాకుండా మొత్తం వ్యవస్థలను మార్చాలని కోరుకుంటుంది. సంఘీభావం భావనలు యూనివర్సల్ డిక్లరేషన్ ఆన్ బయోఎథిక్స్ అండ్ హ్యూమన్ రైట్స్ లో ప్రస్తావించబడ్డాయి. ఫ్రెంచ్ విప్లవం తరువాత సంప్రదాయవాదం, వేగవంతమైన సామాజిక మార్పుకు ప్రతిస్పందనగా స్థిరమైన సమాజం కోసం తపనగా న్యాయ వ్యవస్థ నుండి వేరు చేయబడిన భావనగా "సంఘీభావం" ప్రవేశపెట్టింది. జూలై రాచరిక కాలంలో సోషలిజం అనే పదాన్ని సృష్టించిన ఊహాజనిత సోషలిస్టు పియరీ లెరౌక్స్ కూడా చట్టేతర సంఘీభావం అనే భావనను ప్రవేశపెట్టాడు. సోషియాలజీ స్థాపకుడు అగస్టే కామ్టే ఈ భావనను ప్రజల మధ్య సామాజిక పరస్పర ఆధారిత భావనలో స్వీకరించాడు. కామ్టే సంఘీభావాన్ని అహంకారానికి వ్యతిరేకమైన పరోపకార భావనతో ముడిపెట్టాడు. వ్యక్తిని నొక్కి చెప్పడానికి బదులుగా, పరోపకారం ఉమ్మడి బాధ్యత సంఘీభావాన్ని నొక్కి చెబుతుంది. పియరీ లెరౌక్స్, అగస్టే కామ్టే వ్యాఖ్యానాలు సామాజిక వ్యవస్థకు ప్రాతిపదికగా ఒక నిర్దిష్ట సామాజిక సంఘీభావ ఆలోచనకు దారితీశాయి. సంఘీభావం అనేది మన ఉమ్మడి మానవత్వాన్ని, మన విధి యొక్క పరస్పర అనుసంధానాన్ని గుర్తించే సూత్రం. పేదరికం, ఆకలి, వాతావరణ మార్పు, సంఘర్షణ వంటి సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడానికి సమిష్టి కృషి, సహకారం పరస్పర అవగాహన యొక్క అవసరాన్ని ఇది నొక్కి చెబుతుంది. సంఘీభావం అనగా "ఒకటి"గా కలిసివుండడం. ఇది కలిసి పని చేయడం. ఒకరికొకరు సహాయం చేసుకోవడం ప్రాముఖ్యతను మనకు బోధిస్తుంది. మనం సంఘీభావంతో కలిసి పని చేస్తే ఎలాంటి సమస్యనైనా, కష్టాలనైనా అధిగమించవచ్చు. ఈ స్థితిలో వ్యక్తుల లేదా సంస్థల మధ్య విభజన లేకుండా అందరూ లేదా అన్నీ కలిసుంటాయి. అటువంటి వ్యవస్థలో అన్ని విభాగాలు, శక్తులు, వ్యక్తులు కలగలిపి యూనిటీ తో ఒకటౌతారు. ప్రజల జీవన శైలిలో వారికి ఎదురయ్యే సవాళ్ళ పరిష్కారం కోసం జీవన సౌలభ్యం మెరుగు పరుచుకోవడం కోసం, వారి సమానతల న్యాయం కోసం జరిగే సంఘీభావంమే హక్కుల సంఘీభావం. ప్రజల అభివృద్ధి కోసం వారి సమస్యల కోసం ఒక కమ్యూనిటీ, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలోఒక నాయకున్ని కానీ కొంత మంది వ్యక్తులని నియమించుకోవడమే రాజకీయ సంఘీభావం.

జనక మోహన రావు దుంగ
ఫోన్ 8247045230

యాంటీబయాటిక్స్ వాడకం ప్రాణపాయం

దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం రోజురోజుకు పెరుగుతుంది. తరచుగా యాంటీబయాటిక్స్ గురించి ప్రజలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు ఆందోళన చెందుతున్నారు. చాలా మందికి చిన్న చిన్న వ్యాధులు వచ్చినప్పుడు యాంటీబయాటిక్స్‌ను వాడతారు. యాంటీబయాటిక్స్ అనేది యాంటీమైక్రోబయల్ పదార్థాలు, ఇవి బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా చురుకుగా ఉంటాయి. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్‌లకు చికిత్స చేయడానికి ఉపయోగించే అత్యంత సాధారణ యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ గా పని చేస్తాయి. అవి బ్యాక్టీరియాను చంపడం లేదా బ్యాక్టీరియా ను పెరుగకుండా చేయడం ద్వారా మానవులలో బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేసే మందులు అయినప్పటికీ, సాధారణంగా సూచించబడినప్పటికీ, వాటి వినియోగానికి సంబంధించి చాలా ప్రశ్నలు మరియు చాలా గందరగోళం కలిగిస్తూన్నాయి. సాధారణంగా దగ్గు, తక్కువ స్థాయి జ్వరం లేదా అతిసారం వంటివి వచ్చినప్పుడు మితిమీరిన యాంటీ బయోటిక్స్ ను వాడుతారు. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం. అంటువ్యాధులను ఎదుర్కోవడంలో యాంటీబయాటిక్స్ కీలక పాత్ర పోషిస్తుండగా, అవి దుష్ప్రభావాలను కలిగిస్తాయని అర్థం చేసుకోవడం కుడా చాలా అవసరం. ఇవి వికారం, వాంతులు మరియు విరేచనాలు వంటి తేలికపాటి ఉపద్రవాల నుండి అలెర్జీ ప్రతిచర్యలు మరియు యాంటీబయాటిక్ నిరోధకత వంటి మరింత తీవ్రమైన వాటి వరకు ఉంటాయి. కొన్ని యాంటీబయాటిక్స్ అసాధారణ అలసట, మైకము లేదా తలనొప్పికి కూడా కారణం కావచ్చు. యాంటీబయాటిక్స్ తీసుకున్న తర్వాత వాటితో ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే, ఏవైనా దుష్ప్రభావాలు కలిగితే తక్షణమే వైద్యుల దృష్టికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. యాంటీబయోటిక్స్ అనేవి బ్యాక్టీరియాను చంపడానికి ఉపయోగించే మందులు. బ్యాక్టీరియాలు అనేవి చాలా చిన్న జీవులు. ఇందులో కొన్ని హానికరం చేస్తే మరికొన్ని సహాయకరంగా పనిచేస్తాయి. ఈ యాంటీ బయాటిక్స్ ను ఏదైనా జీవిలో ప్రవేశ పెట్టడానికి ముందు ప్రజలు తరచుగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి అనారోగ్యానికి గురవుతారు. ఇప్పుడు అనేక అంటువ్యాధులను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతాయి. దేశంలో యాంటీబ యాటిక్స్ దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సంసిద్ధమయింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇకపై ఎవరికి యాంటిబయాటిక్స్ ఇవ్వవద్దని ఫార్మసిస్ట్ అసోసియేషన్ లకు పెట్టిన నిబంధనలను జారీ చేసింది. పరిమితికి మించి దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. కాబట్టి ఏ చిన్న రోగానికైనా యాంటీబయాటిక్స్ వాడకం సర్వసాధారణ మైపోయింది. చిన్న పిల్లలకు కూడా ఇష్ట రీతిగా వీటిని అందిస్తున్నారు. దీనివల్ల రోగ కారక క్రిములు యాంటీబయాటిక్స్ ను తట్టుకునే శక్తిని పెంపొందించుకుంటున్న సందర్భాలు ఎదురవుతున్నాయి. రాబోయే కాలంలో యాంటీబయాటిక్స్ పనిచేయకుండా పోతాయి. ఇప్పటికే చాలామందికి యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైనటువంటి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఇటీవల కాలం లో ఫార్మసిస్టులకు లేఖలు రాసి యాంటీబయాటిక్స్ వాడకంపై కఠిన నిబంధనలు జారీ చేసింది. స్టేట్ ఆఫ్ ది వరల్డ్ యాంటీబయాటిక్స్ 2021 అధ్యయనం ప్రకారం భారతదేశంలో యాంటీబయోటిక్స్ వాడకం అనూహ్యంగా పెరిగింది. గత దశాబ్దంలో తలసరి వినియోగంలో 30 శాతం పెరిగింది. యాంటీబయాటిక్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టీరియాలను చంపడానికి ఉపయోగించే మందులుగా పనిచేసినప్పటికీ, వీటి జెర్మ్స్ యొక్క కొన్ని సమూహాలు ఈ మందులకు అనుగుణంగా కూడా మారవచ్చు మరియు ఆంటీబయాటిక్ వాటిని చంపలేని విధంగా మారవచ్చు దీన్నే యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అంటారు. యాంటీబయోటిక్ నిరోధకత ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరస్థాయిలో పెరుగుతుంది. కొత్త నిరోధక యంత్రాంగాలు ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్నాయి మరియు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ యాంటీ బయాటిక్స్ లో ముఖ్యంగా యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ గురించి తెలుసుకోవాలి. యాంటీబయాటిక్స్ యొక్క దుర్వినియోగం మరియు మితిమీరినటువంటి వినియోగం వలన నిరోధకత యొక్క ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఈ యాంటీబయాటిక్స్ ను ఉపయోగించాలి అన్నప్పుడు ఆరోగ్య నిపుణులను గాని, డాక్టర్లను గాని సంప్రదించాలి. వైరల్ ఇన్ఫెక్షన్ల కోసం వీటిని ఉపయోగించవద్దు. డాక్టర్ మీకు యాంటీబయాటిక్స్ అవసరం లేదని చెప్తే వాటిని ఎప్పుడూ కూడా డిమాండ్ చేయవద్దు. మిగిలిపోయిన యాంటీబయాటిక్ లను ఎప్పుడు ఉపయోగించవద్దు. ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసుకుని నిల్వ చేయనటువంటి ఆహారాన్ని తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జంతువులలో పెరుగుదలను ప్రోత్సహించడానికి లేదా వ్యాధి నివారణకు యాంటీబయాటిక్స్ ను ఉపయోగించకుండా ఉత్పత్తి చేయబడిన ఆహారాన్ని తీసుకుంటే వీటి వాడకం అవసరం ఉండదు. యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ అనేది ప్రపంచ ఆరోగ్యానికి ఆహార భద్రతకు మరియు నేటి అభివృద్ధికి అతిపెద్ద సవాల్‌లో ఒకటి. ఎవరైనా, ఏ వయస్సు వారైనా, ఏ దేశంలోనైనా ప్రభావితం కావచ్చు. యాంటీ బయోటిక్ నిరోధకత సహజంగా సంభవిస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, శుభ్రమైన ఆహారం తీసుకుంటూ, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉంటూ, వారు వాడినటువంటి రేజర్లు, తువాళ్లు, బ్రష్ ల వంటివి వ్యక్తిగత వస్తువులను వాడకుండా, ఆహారం లేదా పానీయాలను ఇతరులతో పంచుకోకుండా ఉన్నప్పుడే ఈ యాంటీబయాటిక్స్ ను వాడే అవసరం ఉండదు. వీటి వాడకం వల్ల అనేక ఆపదలు కలిగినప్పటికీ, అనివార్యమైనటువంటి పరిస్థితుల్లో వీటిని వినియోగిస్తారు. అందుకే అతి తీవ్రమైన బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శక్తివంతమైన సాధనాలుగా వీటిని వినియోగించాలే తప్ప, చిన్న అనారోగ్యాలకు వెళ్లే నివారణగా ఉండకూడదు. అందుకే వీటిని ఎంత పొదుపుగా వాడితే అంత మంచిది. వైద్యుల సలహా మేరకే వీటిని వినియోగించాలి. వీటి అతి వినియోగం ఆరోగ్యానికి హానికరం అవుతుంది. దీనిని ప్రతి ఒక్కరూ గమనించుకోవాలి.

డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

ఆయన పాటలో.. మనిషి ఉట్టి పడుతాడు

ఆయన పాటలో మట్టి మనిషి ఉట్టి పడుతాడు. అయన రచనలో బాబా సాహెబ్ అంబేద్కర్, మార్క్స్ కనిపిస్తాడు. చెట్టు, పుట్ట, ప్రకృతి కి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. ఆయన ప్రతీ మాట, పాట లో అమ్మ ఉంటుంది. ఆయన ఒక చైతన్యం, ఒక విప్లవ శంఖం, ఒక పోరు బాట, ఒక సామాజిక రుగ్మతలను స్పృశించే కలం, అడవిలో అన్నల చుట్టూ తిరిగిన ఆయన పాటలు తర్వాతి కాలంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కరుడిని కీర్తించాయి. అంబేద్కర్ జీవితాన్ని అవపోసన పట్టిన ప్రజావాగ్గేయకారుడు ఆయనే మన, నా మంచి మిత్రుడు జయరాజ్.

తెలంగాణ ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జయరాజ్ ను తామ్రపత్రం, నగదు పురస్కారంతో సన్మానించబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం తరపున సంస్థ సీఎండీ ఎన్ బలరాం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా జయరాజ్ గురించి కొంత అయన నోట, కొంత నా కలం ద్వారా మీ ముందు ఉంచుతున్నాను. అడవిలో మొదలైన ఆయన పాట మీద జయరాజ్ ఎమన్నారంటే? నేను నక్సలైట్ల జీవితాన్ని అన్నికోణాల్లో స్పృశిస్తూ కొన్నేళ్లు పాటలు రాశాను. ప్రకృతిని, వాళ్లను పోలుస్తూ కీర్తించాను. వాళ్లలో చీలికలు వచ్చినపుడు నా కలంతో దెప్పిపొడిచాను. వస్తు వ్యామోహంపై నిలదీశాను. వాళ్లలో సంఘర్షణాత్మక ధోరణిని, అడవితల్లితో ఆత్మీయంగా ఆడుకున్న దృశ్యాల్ని, ఆదర్శ వివాహాలను.. ఇలా ఎన్నో సందర్భాలలో ఎన్నెన్నో పాటలు రాశాను. నా జీవితము అంతా అడవికే అంకితం అనుకున్నాను, తీరా వెనక్కి తిరిగి చూసుకుంటే ఏం సాధించలేదు. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. షుగర్, బీపీ, కామెర్లు చివరకు క్యాన్సర్ కూడా వచ్చింది. రెండు నెలల కంటే ఎక్కువ బతకనన్నారు నిమ్స్ డాక్టర్లు, ఆస్పత్రిలో ఉన్నప్పుడు ఎండ్లూరి చెన్నయ్య రాసిన అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఒకాయన నాకిచ్చారు. అది చదివాక అంబేద్కర్ అంటే ఏంటో నాకు తెలిసొచ్చింది.

సోషలిస్ట్ భావాలున్న మహనీయుడిగా అంబేద్కర్ నాకు కనిపించారు. మార్క్స్ ఎక్కడో పుట్టలేదు ఇక్కడే పుట్టాడనిపించింది. కమ్యూనిస్టులు భూములు పంచాలన్నారు. అంబేద్కర్ భూములు జాతీయం చేయాలన్నారు. పరిశ్రమల్లో కార్మికులకు వాటా కావాలన్నారు. సామాజిక సమానత్వం రావా లంటే ఇవి జరగాలన్నారు అంబేద్కర్. ఆయన గురించి చదువుతుంటే నాకు ఏదో తెలియని అనుభూతి అప్పటికే నా ఆరోగ్యం బాగా దెబ్బతింది. ఆ సమయంలో నాకు తెలిసిన, నేను తెలుసుకున్న అంబేద్కర్ ను పాటల్లో ఆవిష్కరించాలని అనుకున్నాను. ఆయన చరిత్రను పాటల రూపంలో రాశాను. స్వేచ్ఛకు అత్యున్నతమైన రూపంగా, ప్రజాస్వామ్యానికి ప్రతిబింబంగా ఉంటాడు, అంబేద్కర్, కులవర్గ సమాజాన్ని నిర్మూలించాలని కలలుగన్న అంబేద్కర్ గా నేను కీర్తించాను.

ఆ పాటలకు ప్రతిస్పందన చాలా వచ్చింది..

మార్క్స్, అంబేద్కర్లు ఎక్కడా తేడాలేదంటూ 'జాగోరే జాగో అంబేద్కర్' పాటల్లో వినిపించాను. ఇద్దరూ పేదల కోసం పరితపించిన వారే. మార్క్స్ కూతురు చనిపోయినపుడు శవపేటికకు డబ్బులు లేక మూడు రోజులు ఆ మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచాడు. అంబేద్కర్ కొడుకు పోయినపుడు ఆ మృతదేహంపై కప్పడానికి కనీసం వస్త్రం లేకపోతే, తన భార్య చీరను చించి కొడుకు మృతదేహంపై కప్పి సాగనంపాడు. ఇద్దరి జీవితాలు అంత దగ్గరగా ఉన్నాయి. ఇలాంటివి పోలుస్తూ పాటలు రాశాను. అయితే అంబేద్కర్ను మార్క్స్ తో పోలుస్తావా అంటూ అంబేద్కరిస్టులు వ్యతిరేకించారు. బూర్జువా రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ను మార్క్స్ తో పోలుస్తావా, అంటూ మార్క్సులూ మండి పడ్డారు. రాళ్ల దాడి చేయలేదంతే!. ఈ రెండు వర్గాలను ఐక్యం చేయాలని భావించాను. ఆ దిశగా నా గొంతుక వినిపించాను. తొలుత విమర్శించిన వారే తర్వాత నా వాదనను ఒప్పుకున్నారు.

అడుగడుగునా వివక్ష

అంబేద్కర్ జీవితంలో అడుగడుగునా వివక్ష ఎదురైంది. ఆయన బొంబాయిలో న్యాయవాదిగా ఉన్నప్పుడు సొంతంగా సంపాదించిన డబ్బుతో ఇల్లు కట్టుకున్నా ఓర్వలేకపోయారు. నీకు ఇల్లు ఎవరిచ్చారని ఆయనపై దాడి చేసి చేయి విరగ్గొట్టారు. కట్టుబట్టలతో ఆయన ఊరు దాటి వెళ్లారు. విదేశాల్లో గొప్ప చదువులు చదివిన తనకు ఇలాంటి మర్యాద ఇచ్చారని ఆయనెంతో ఆవేదన చెందారు. ఇలాంటి సంఘటనలు జీవితంలో ఎన్నో అనుభవించాడు. వ్యవస్థ ఏం మారలేదు. టెక్నాలజీ వచ్చిందంతే. వ్యత్యాసాల్లో చిన్నపాటి మార్పు వచ్చిందేమో కానీ వ్యవస్థలో లేదు. తినే ఆహారం విషయంలో ఆంక్షలు, గుళ్లోకి ప్రవేశంపై కట్టుబాట్లు, ఫోన్లో అంబేద్కర్ రింగ్ టోన్ పెట్టుకుంటే ఓ పిల్లాడ్ని చంపేశారు.. దారుణమైన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

అనేక రకాల వ్యవస్థలు, ధోరణులను క్రోడీకరించి చక్కని రాజ్యాంగాన్ని రాశారు అయన, అంబేద్కర్ అసలు అసలు రాజ్యంగబద్ధంగా మన పాలకులు పరిపాలిస్తే అందరి జీవితాలు మారేవి. ఈ సమస్యలే ఉండేవి కావు. పేదలకు భూముల్ని ఇవ్వాలి అన్నారు. కులాన్ని నిషేధించాలి. పరిశ్రమల్లో భాగం కావాలి అన్నారు. ఇవేం పాలకులకు పట్టవు. ఓటు హక్కు ద్వారా చట్టాలు మార్చుకొని, సమాజాన్ని మార్చుకోవచ్చని చెప్పారు. ఎక్కడ మార్చారు. మార్పుకు ప్రయత్నం ఏది? సంపన్న వర్గాలకు అనుకూలంగా చట్టాలు మార్చుకుంటూ వచ్చారు. అందుకే ఇన్ని అసమానతలు. అసమానతలు ఇప్పుడు అయితే తారా స్థాయికి చేరాయి అన్నారు జైరాజ్.

ఓటు విలువ తెలియాలి

ఓటు విలువ నేటికీ ఎవరూ తెలుసుకోలేపోతున్నారు. ఎన్నికల్లో కరెన్సీ కట్టలు కుమ్మరిస్తున్నారు. మద్యం ఏరులై పారుతోంది. అంతెందుకు అంబేద్కర్ గురించి ఎన్నో మాట్లాడుతుంటారు. కాని, ఎన్నికల వేళ.. అదే కులపోళ్ల ఓట్లు అమ్మి సొమ్ము చేసుకుంటారు. మహాత్మాగాంధీ కంటే ముందే మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేద్కర్ 'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అన్నాడు. ఈ దేశానికి స్వాతంత్ర్యం రావాలనుకున్నవాడు, రాజ్యాంగం ఇచ్చినవాడు, ముక్కలవుతున్న జాతుల్ని ఏకం చేశాడు. ఒక్కమాటలో చెప్పాలంటే అంబేద్కర్ ఈ దేశానికి ముఖచిత్రం లాంటివాడు. అగ్రవర్ణాల వారికి కూడా ఇది వర్తిస్తుంది. ఈ దేశంలో అగ్రవర్ణాలు, పెట్టుబడిదారులు, అంబేద్కర్ను కింది కులం వాడిగా చూస్తున్నారు. కాని, ఆయన జ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం లేదు. అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల ఆధారంగా చట్టసభలకు ఎన్నికైన వారు అక్కడికి వెళ్లాక ఆయా వర్గాల బాగు కోసం మాట్లాడటం లేదు. ఇలాంటి వారిని చూసి అంబేద్కర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. తమ వ్యక్తి గత జీవితానికి ఇచ్చిన ప్రాధాన్యంలో కాస్తయినా సమాజానికి ఇవ్వాలని ఆ రోజుల్లోనే వాపోయారు. ప్రస్తుతం మన సమాజంలో చిత్రమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇవి దేశ ప్రతిష్టకు భంగం కలిగించేవిగా ఉన్నాయా? అంటే, అంబేద్కరిజం అనేది సలసల కాగుతున్న సలాడ్ లాంటిది. ఈ రాజ్యాంగం పట్టని చొక్కాలాంటిది అని అన్నారాయన. తన భావాలు ఇందులో పట్టడానికి అవకాశం లేదని కూడా వివరించారు. ఓసారి పార్లమెంట్లో.. 'ఈ రాజ్యాంగం ప్రజలకు ఉపయోగపడనపుడు.. దీన్ని నేనే తగలబెడతాను' అని అన్నారాయన. అంతకంటే రివల్యూషనిస్ట్ ఎవరుంటారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తే ఈ దేశం పవిత్రంగా ముందుకు పోతుంది. అమలు చేయకుంటే ఈ దేశంలో విప్లవం వస్తుంది. ఆ విప్లవానికి అంబేద్కరిజమే పునాది.

అభివృద్ధి అంటే ఎత్తయిన మేడలు.. అందమైన రోడ్లు కాదు. మానవ జీవితంలో నైతిక, సాంస్కృతిక అభివృద్ధే దేశానికి అత్యున్నతమైన రూపం అని ఆయన చెప్పారు. అంటే మనిషిని మనిషిగా చూడాలి. ప్రతి మనిషి ఒక గౌతమబుద్ధుడు కావాలనే తాత్విక చింతన చెప్పారు. మద్యం సేవించకూడదు, స్త్రీలను కించపరచొద్దు, శ్రమ దోపిడీ వద్దు, ఇతర జీవరాశులను ఇబ్బంది పెట్టకూడదు.. అంబేద్కర్ చెప్పినవే.

అంబేద్కర్ ఆశయాలను ప్రతివారు చెబుతున్నారు. కాని, తమ స్వార్థం కోసం చెబుతున్నారు. అంబేద్కర్ పేరు వాడుకోవడం ఓట్లు పొందడం, ఆర్థికంగా బలపడటం.. ప్రస్తుత ధోరణి ఇది. ఎల్లకాలం ఇలా జరగదు. ఇతర దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు మన దేశానికి వచ్చి వేల ఎకరాల్లో ఫ్యాక్టరీలు పెట్టి సంపదల్ని కొల్లగొడుతున్నారు. మన దేశంలోని సంపన్న వర్గాలు రాజ్యాంగాన్ని పాటించరు. అంబేద్కర్ గురించి మాట్లాడే అవకాశం ఇవ్వరు. ఈ ధోరణి అంతిమంగా బానిసత్వంలోకి వెళ్లిపోతుంది.

ఈ పరిస్థితిని బ్యాలెట్ తోనే ఎదుర్కోవాలి. లేదంటే బుల్లెట్ మార్గం. అలాంటి అవసరం ఇప్పుడు రాదనుకుంటా. ప్రస్తుతం కమ్యూనికేషన్ వ్యవస్థ పెరిగింది. గూగుల్లో కొడితే చాలా సమాచారం వస్తోంది. విశాలమైన ప్రపంచంలో బతుకుతున్నాం. అందరూ కంఫర్ట్ గా జీవించాలనే వాతావ రణం పెరిగింది. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు. అంబేద్కర్ ఆశించింది ఇదే.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దశబ్దాలు ఏలిన కాంగ్రెస్ పార్టీ కూడా అంబేద్కర్ ఫొటోను పార్లమెంట్‌లోకి తీసురాలేకపోయింది. ఇపుడు మోడీ తనకు స్ఫూర్తి అంబేద్కర్ అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇప్పుడిప్పుడే అంబేద్కర్ అందరివాడు అవుతున్నాడు. కొందరు 125 అడుగుల విగ్రహాన్ని పెట్టి, అంటే అంబేద్కర్‌ను వారిలో కలిపేసుకుంటున్నారు. మాలాంటి శక్తులున్నాయి. కవులు, కళాకారులున్నారు, తాత్వికులున్నారు. అంబేద్కర్ను మేం అంత తేలిగ్గా వదిలిపెట్టం. ఆయన్ని దేవుడిని చేస్తుంట

అధిక లాభాలు ఇచ్చే ఆయిల్‌ఫామ్ పంటను పండించండి

● జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్

తూప్రాన్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : అత్యధిక లాభాలను ఇచ్చే ఎలాంటి వ్యాధులు రాని రైతులకు సులువుగా 30 సంవత్సరాల వరకు ఆదాయాన్ని ఇచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ తెలిపారు. తూప్రాన్ రైతు వేదికలో మండలంలోని రైతులకు ఆయిల్ ఫాం సాగు పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు తూప్రాన్ రైతు వేదికలో నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్ లీవ్ ఫామ్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు మెదక్ ఉద్యాన అధికారి రచన, అధికారులు పాల్గొని రైతులు కు ఆయిల్ ఫామ్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ కంపెనీ వారు ప్రభుత్వ అనుమతితో మొక్కలను సబ్సిడీతో ఇస్తారని సంవత్సరానికి ఎస్సీ ఎస్టీ రైతులకు పూర్తి సబ్సిడీతో డ్రిప్పు బీసీ సహకార రైతులకు 90% సబ్సిడీతో డ్రిప్పు ఇస్తారని ఏడాదికి నాలుగు వేల రూపాయలు చొప్పున పంట సాగు చేస్తున్నందుకు మందులకు డబ్బులు ఇస్తారని తెలిపారు ఆయిల్ ఫామ్ పంటలు అంతర్పంటగా కోకో పంట గాని ఇతర కూరగాయల పంటలు వేసుకోవచ్చు అని తెలిపారు దేశ జనాభాకు సరిపడా ఆయిల్ నిల్వలు ఉత్పత్తి కావడంలేదని 75% నూనెలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆల్ఫాపై ప్రత్యేక సబ్సిడీ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు లీవ్ ఫామ్ కంపెనీ వారు మెదక్ జిల్లాకు మొక్కలు ఇవ్వడం మూడు సంవత్సరాల తర్వాత వారే తీసుకోవడం జరుగుతుందని ప్రతి 25 కిలోమీటర్లకు ఒక కంపెనీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు ఒకవేళ పరిశ్రమ ఏర్పాటు చేయవచ్చు ప్రక్క జిల్లాలో అమ్మ ఏర్పాట్లు ప్రభుత్వ అధికారులు చేస్తారని తెలిపారు. లివ్ ఫామ్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి 25 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ప్రాంతంలో ఒక కంపెనీ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే మూడు స్థలాలను ఎంపిక చేసామని తెలిపారు ఆల్ఫామ్ వేసే రైతులకు వేలవేల అందుబాటులో ఉంటామని ప్రతి మండలానికి ఒక సూపర్వైజర్ నియమించామని ఏ సమస్య వచ్చినా తమ సిబ్బంది పరిష్కరించడానికి తోట వద్దకు వచ్చి పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి లాభం వచ్చే ఆయిల్ ఫామ్ వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగమలు సహాయ అధికారులు సతీష్ సింధు తదితరులు పాల్గొన్నారు.

ఆహారంలో నాణ్యత తగ్గితే కఠిన చర్యలు

● నూతన మెనూ ప్రకారం భోజనం వండాలి
● విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్
● మైనార్టీ గురుకుల వంటలపై కలెక్టర్ సంతృప్తి
● జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : ప్రభుత్వ గురుకులాల్లో ఆహారంలో నాణ్యత తగ్గితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి నిర్వాహకులకు హెచ్చరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి, నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా భోజనాలు తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. మైనార్టీ గురుకుల పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని, వంటకు ఉపయోగించుకునే సామాగ్రిని, పప్పు దినుసులు, బియ్యం, వంట నూనేలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి పాఠశాలలోని వసతులు, విద్యాబోధన విషయాలను, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో ఏ మాత్రం క్వాలిటీ తగ్గించినా ఊరుకునేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. హస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం మెనూలో కొన్ని మార్పులను చేసిందన్నారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, కేర్ టేకర్ లు భోజనం వండే సమయంలో, విద్యార్థులు భోజనం చేసే టైంలో కిచెన్ షెడ్యూల్ డైనింగ్ హాల్‌లో ఉండాలన్నారు. వంట చేస్తున్న సందర్భంలో హేడ్ క్యాప్‌ను ధరించాలని, వడ్డించే సమయంలో చేతులకు గ్లౌస్‌లు వేసుకొవాలని, ఇలా అన్ని సందర్భాల్లో శుభ్రతను పాటించాలని కలెక్టర్ వసతిగృహం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో పాండు, మండల ప్రత్యేకాధికారి గీత ఎంపీడీవో రాజేష్, ఎంఈవో కృష్ణ, ఇంచార్జీ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తూప్రాన్ మున్సిపల్‌కు చేంజ్ మేకర్స్ కాన్ క్లేవ్ అవార్డు

● ఢిల్లీలో అందుకున్న మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

తూప్రాన్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : 2021 నుండి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన తూప్రాన్ మున్సిపాలిటీకి అవార్డు వచ్చినట్లు కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు మున్సిపాలిటీలకు సిఎస్ ఈ, మొహవా సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హోక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో సి ఎస్ ఈ డైరెక్టర్ డా. సునీత చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డు ను తూప్రాన్ పురపాలక సంఘ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు లు అందుకున్నారు తూప్రాన్ మున్సిపాలిటీ కి అవార్డు రావడం గర్వంగా ఉందని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ అన్నారు.

పాడి రైతులు మేలు జాతి పశువులను పెంచుకోవాలి

● హెరిటేజ్ డైరీ జోనల్ అధికారి సత్యనారాయణ

ఖిల్లా ఘనపురం, డిసెంబర్ 19 (జనంసాక్షి) : ఖిల్లా ఘనపురం పాడి పరిశ్రమలో అభివృద్ధి చెందే రైతులు మేలు జాతి పశువుల ను పెంచుకోవాలని గురువారం హెరిటేజ్ డైరీ జోన్ అధికారి సత్యనారాయణ అన్నారు. వివరాలకు వెళితే మండల పరిధిలోని జగ్గయ్య పల్లి గ్రామంలో పాడి రైతుల అవగాహన సదస్సు హెరిటేజ్ వారి అద్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా హెరిటేజ్ డైరీ జోనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ పాడి రైతులు మేలు జాతి పాడి సంపదను ఎలా పెంపొందించుకోవలొ సూచించారు. పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగించుకుంటే నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చు అని రైతులకు సూచించారు. హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు,తమ హెరిటేజ్ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని పాడి రైతులకు పశువుల దాణా, కాల్షియం, మినరల్ మిక్చర్, నట్టల నివారణ మందులు సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల ఆరోగ్యం పట్ల నిపుణులైన డాక్టర్ల ద్వారా ఉచిత సలహాలు సూచనలు పొందవచ్చు అని తెలిపారు. అనంతరం హెరిటేజ్ నూతన క్యాలాండర్ పాడి రైతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ జోనల్ అధికారి సత్యనారాయణ రీజినల్ హెడ్ నర్సింగరావు ,ప్లాంట్ మేనేజర్ రామకృష్ణ ,సూపర్వైజర్ మహేందర్ ,పాడి రైతులు శివ, కురుమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రానున్న బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని 10వ, ఇంటర్ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట లో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు. త్వరలో ఇక్కడ విద్యార్థులకు కోడింగ్ పాఠశాల పేరుతో ఆన్లైన్ ద్వారా పైతాన్ కోడింగ్ క్లాసులు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వసతులపై ఆరా తీశారు.అనంతరం అదనపు కలెక్టర్ పాఠశాలలోని కిచెన్, వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్ లను చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

పేటలో సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటా వార్పు

● 8వ రోజుకు చేరిన దీక్షలు

నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా వంటావార్పు చేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహా, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బలరాం, కమ్యూనిస్టు నాయకులు కాశినాథ్, నారాయణ,వెంకటేష్,నర్సింహాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారికి చాలీచాలని జీతాలు అందిస్తున్నారు గత సంవ త్సరం ఉద్యమం చేసే సందర్భంగా అప్పటి పీసీసీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్య మంత్రి మీ సమస్యలు తీరుస్తాం అని మాట ఇచ్చారు వాటికోసం సమగ్ర ఉద్యోగుల సమ్మె నేడు 8వ రోజు కు చేరుకుంది. మీరు ఉద్యమం చేయటం కోసం పునుకున్నారు. నిరుత్సా హపడాల్సిన అవసరం లేదు మీ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుంది. ప్రభుత్వం ఈరోజు లేక రేపు అన్న మీ సమస్యలు తీరుస్తుంద న్నారు.మీరు వెనుకంజ వేయాల్సిన అవసరం లేదు అని అన్నారు.తపస్ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు ఎల్లగౌడ్, రాజశేఖర్, రాజు, గౌరమ్మ, శాలిని, గంగమ్మ, విజయ, రాజ్యలక్ష్మి, మహిపాల్, లక్ష్మణ్, శశికాంత్, రాములు, నవీన్, నరేష్, రాజేష్, యుగంధర్, మనోహర్ పాల్గొన్నారు.

108 ఉద్యోగికి జాతీయ ఉత్తమ అవార్డు

నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ కు 108 అంబులెన్స్‌లో ఉత్తమ సేవలు అందించడంతో జాతీయ ఉత్తమ అవార్డు దక్కింది.గత పది సంవత్సరాలు నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గావిధులు నిర్వహిస్తున్నాడు.తన విధి నిర్వహణలో భాగంగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్ లో నవజాత శిశువునురక్షించినందుకు జాతీయస్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ ఫౌండర్ చైర్మన్ జీవీ కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర108 స్టేట్ హెడ్ ఖలీదు చేతుల మీదుగా హైదరాబా దులోని తాజ్‌కృష్ణ హోటల్లో అందుకోవడం జరిగింది.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం అనేది ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్‌ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వారి కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

కర్ణాటకకు తరలుతున్న తెలంగాణ వడ్లు

కృష్ణ, డిసెంబర్ 19 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రం వడ్లు కొనుగోలు చేయకపోవడంతో కర్ణాటకలో అమ్ము కోవడానికి రైతులు ధాన్యం తరలిస్తున్నారు. వెళ్తున్న తెలంగాణ రైతులు సరిహద్దుల్లో తెలంగాణ రైతులను అడ్డుకుంటున్న కర్ణాటక రైతులు, పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ అని, దొడ్డు వడ్లు కొనడం లేదంటూ రైతులు పక్క రాష్ట్రం కర్ణాటకలో అమ్ముకోవడానికి తీసుకెళుతున్నారు. కర్ణాటక సరిహద్దు కృష్ణ మండలం పరిధిలోని చెక్‌పోస్ట్ దగ్గర తెలంగాణ రైతుల ట్రాక్టర్లను కర్ణాటక రైతులు, పోలీసులు అడ్డుకుంటున్నారు. ఇక్కడ వడ్లు కొనడం లేదని పక్క రాష్ట్రంలో అమ్ముకుందామంటే ఆ రైతులు, పోలీసులు అడ్డుకుంటున్నారని తెలంగాణ రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

● నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్

నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : సాంకేతిక వ్యవస్థ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం పోలీసు అధికారులకు సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సర్కిల్ ఆఫీస్ ను గురువారం తనిఖీ చేశారు.గ్రేవ్ ఫైల్స్ తనిఖీ, పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజల కు అవగాహన కల్పించాల న్నారు. కేసుల దర్యాప్తు, వర్టికల్స్ పనితీరు కేసుల వివరాలను ఆన్లైన్ నిర్వహణ వంటి వాటిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్లో వర్క్ లోడ్ ఎక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరు కష్టపడి బాగా పని చేయాలని అందరూ లోకల్ పరిధిలోనే ఉండాలని సూచించారు. నూతనంగా వచ్చిన కానిస్టేబుల్స్ అందరు పోలీస్ స్టేషన్లో ప్రతి వర్టికల్స్ పై అవగాహన కలిగి ఉండి రొటేషన్ వైస్ గా అన్ని విధు లు నిర్వర్తించాలని సూచిం చారు.అలాగే సాంకేతిక వ్యవస్థపై దృష్టి సారించాలని, పోలీస్ శాఖ లో వస్తున్న నూతన ఆప్స్, సిసిటీన్ ఎస్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.పాత వాహనాలను, కండం అయిన వాటిని పోలీస్ హెడ్ క్వాటర్స్ కు పంపించాలని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరిం చాలని, ప్రాపర్టీ నేరాల నియం త్రణపై దృష్టి సారించాలని తెలిపారు.పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవాలి, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్స్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాటు చేయాలని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, కృష్ణదేవ్, రేవతి, ఏ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు

శంషాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : ఏఐటీయూసీ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ భవన నిర్మాణ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చందు యాదవ్ పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల కోసం లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి. మంచినీళ్లతోపాటు ఐదు రూపాయల భోజనం వసతి కల్పించాలి, ప్రత్యేకంగా మహిళల కోసం టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, మండల ఏఐటీయూసీ కార్యదర్శి రాజు, నరేష్ నాయక్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలి

● రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి

వనపర్తి బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి అన్నారు. డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని, వనపర్తిలోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్‌లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్‌లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మైదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని

దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు. ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు. జిల్లాలో విద్యా వికాసానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు. అనంతరం క్రీడల్లో మొదటి, రెండవ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్‌లు బహుకరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి. కిరణ్, డి.పిఆర్. సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి

మక్తల్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : డీఎస్సీ 2024 ద్వారా అక్టోబర్ నెలలో సీఎం చేతుల మీదుగా నియామకాలు అందుకున్నటువంటి నూతన ఉపాధ్యాయులకు మూడు నెలలు అయినప్పటికీ కూడా జీతాలు ఇవ్వకపోవడం శోచనీయం. ఈ విషయన్ని సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని నూతన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండలాల పక్షాన మక్తల్ ట్రెజరీ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల అధ్యక్షులు రవీందర్, బాబు రెడ్డి, నరసింహులు, ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, ప్రహ్లాద్, వెంకట్ రాములు నర్సింహా, రామాంజనేయులు, సురేష్, జగదీష్,రాము, ప్రవర్ధన్, కురుమయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మర్మాముల రైతులు

చేర్యాల, డిసెంబర్ 19 (జనంసాక్షి) : సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని మర్మాముల, బంజేరు గ్రామ రైతులు తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని బుధవారం హైదరాబాదులోని బూరుగుల రామకృష్ణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలో ప్రభుత్వం తీసుకురానున్న ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనమా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లను కొన్ని సంవత్సరాల క్రితం క్రయం పొందిన రైతులు వ్రాయించుకున్న పత్రాలను ఆయనకు అందజేసి సమస్యను వివరించారు. ఎన్నో ఏండ్లుగా సాదా కాగితాలతో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో భూభారతి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇప్ప నిస్కాంత్ రెడ్డి, జంగిలి యాదగిరి, జంగిలి భిక్షపతి,రాసురి ఉప్పలయ్య, గుడిసె యాదగిరి, మీస ఆంజనేయులు, జంగిలి మల్లేశం, జంగిలి సాయిలు, రాసురి ఉపేందర్, రాసురి బీరయ్య, గుడిసె సత్తయ్య, మీస సిద్దిలింగం, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● పబ్బులు, బార్లలో తనిఖీలు...

● నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

మల్కాజిగిరి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాబోయే నూతన సంవత్సర వేడుకలు పోలీసు వారి సూచనల ప్రకారం ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజిగిరి సిఐ సందీప్ కుమార్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలలో మాదకద్రవ్యాల వ్యతిరేక విధానాన్ని దృష్టిలో ఉంచుకుని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచనల మేరకు డీసీపీ మల్కాజిగిరి పివి పద్మజ పర్యవేక్షణలో నే రెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌస్ పార్టీ,టెన్ డి, కైరో, అర్బన్,బారక్ అండ్ యాంటీ రూమ్ పబ్బులు, రెస్టారెంట్లు, హోటల్స్ ల లైసెన్స్ లను పరిశీలించి,డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. బార్లు పబ్బులలో సౌండ్ పొల్యూషన్ లైసెన్స్, పోలీస్ పర్మిషన్, జీహెచ్ఎంసి పర్మిషన్‌లను పరిశీలించారు. అనంతరం పబ్, బార్లలో

మైనర్లకు లిక్కర్ సప్లై చేస్తే బార్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బార్లు, పబ్బులలో గంజాయి డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్, మోహన్ రెడ్డి మరియు డాగ్ స్క్వాడ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ'కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

గుంటూరు, డిసెంబర్ 19 (జనంసాక్షి) : ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. దీపిక అభ్యుదయ 'వ్యాస సంపుటి'కి గాను ఆయన ఈ అవార్డు పొందారు. గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్న పెనుగొండ 1985-90 మధ్యకాలంలో గుంటూరులో విశాలాంధ్ర విలేకరిగా పనిచేస్తుండగా తాను ఆంధ్రపత్రికలో పనిచేస్తుండే వాడినని, నాటి నుంచి కూడా తనకు ఎంతో సాన్నిహిత్యం వుందని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా తన ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. పెనుగొండ వారు తెలుగు సాహిత్యంలో చేసిన కృషికి గాను అజో-విభో కందాళం వారి 'జీవన సాఫల్య పురస్కారం' లభించింది. గతంలో అధికార భాషా సంఘం వారి తెలుగు భాషా పురస్కారం (2003)లో, ప్రజాకవి సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం (2003) లభించాయి. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారు. 2023లో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా పెనుగొండ గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానం ప్రారంభించారు. ఆయన తొలి గ్రంథం "అనేక" 2004లో ప్రచురితం కాగా, విదిత 2014లో ప్రచురణయింది. దీపిక 2021లో ప్రచురించారు. దీపికలో పూర్తి సాధికారత కనిపిస్తుంది. 'దీపిక'లో దర్శించిన విషయాలపై వొరప్రసాద్ (సాహితీ స్రవంతి) ఇలా వ్యాఖ్యానించారు. "తొలి, మలితరం తెలుగు కథలు" సంకలనం గురించి దీపిక వివరంగా చర్చించింది. తప్పులకు రుజువులు చూపిస్తూ సరిచేసిన వ్యాసం విలువైన సమాచారం ఇస్తుంది. పివి నరసింహారావు రాసిన 'గొల్ల రామవ్వ' కథను హరితకాంశాల నేపథ్యంలో విశ్లేషించారు. గురజాడ సాహిత్యం - పర్గీకరణలు రాయలును యుగకర్త అనడములోని సాహిత్య కులము బయటపెట్టారు. "వైతాళికులు" సంకలనం వివాదంలో విస్మరణకు గురైన కవితా సంకలనం "కల్పన"ను పాఠకులకు పరిచయం చేశారు. పరిశోధకులకు ఈ దీపిక నిజంగానే కరదీపిక.

విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పగడ్బందీగా చర్యలు

● కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్ హాల్ డార్మెంటరీ, స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెనూ తయారు చేసే విధానంలో నైపుణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగాహన అవసరమని చెప్పారు. వంట వండడం వడ్డించడం అనే విధానాలు మార్పులు కనపడాలన్నారు మెనూ అమలపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు విద్యార్థినిలుఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాసిల్దార్ మహ్మద్ గఫర్ మియా, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, గిర్ధవర్ ప్రభాకర్, కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేటను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దాలి

● మాజీ డిసిసి అధ్యక్షులు శివకుమార్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : నారాయణపేటను స్పోర్ట్స్ హబ్‌గా మార్చాలనినారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకు మార్ రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నాలుగవ రోజు గురువారం స్థానిక మినీ స్టేడియం క్రీడా మైదానంలో ఖో ఖో పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ ఉండాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జాతీయస్థాయి లో స్కేటింగ్ ఆడారని అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో బాస్కెట్బాల్ క్రీడలో ప్రతిభను కనబరి చారని కొనియాడారు. తెలం గాణ రాష్ట్రాన్ని ఒలంపిక్ హబ్‌గా మార్చాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. అందుకే ఇటీవల స్పోర్ట్స్ యూని వర్సిటీ నెలకొల్పడానికి కృషి చేశారన్నారు. స్నేహపూర్వక

వాతావరణంలో క్రీడా పోటీలనునిర్వహించాలన్నారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి మక్తల్ మండలం, రెండవ బహు మతి కృష్ణ మండల్, బాలుర విభాగంలో మొదటి బహు మతి నారాయణపేట మండ ల్, ద్వితీయ బహుమతి మద్దూరు మండల్ కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు మేలుజాతి పశువులను ఎంపిక చేసుకోవాలి

● హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ

మహమ్మదాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : పాడి రైతులు మేలు జాతి పశువులను ఎంపిక చేసి పెంచుకొవాలని హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ, రీజినల్ హెడ్ నర్సింగ్ రావు లు అన్నారు. గురువారం హెరిటేజ్ డైరీ అధ్వర్యంలో మండల పరిదిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో పాడి రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలు సద్వినియోగం చేసుకొని మెలుజాతి పాడి సంపదను పెంపొందించుకొవాలని సూచించారు. పశువు యెక్క జాతి, వాటి ఉత్పత్తి సామర్థ్యం, వాటి పాల దిగుబడి, ఆరోగ్య చరిత్ర మొదలైన వివరాల తెలుసుకొని, పశువు సంతాన సామర్థ్యం అంచనా వేయవచ్చని, పశువుల పాల దిగుబడి , శరీర లక్షణాల ఆధారంగా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగిస్తే నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని రైతులకు సూచించారు. అందుకు హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని హెరిటేజ్ ద్వరా పాడి రైతులకు పశువుల దాణా, క్యాల్షియం , మినరల్ మీక్షర్, నట్టల నివారణ మందులను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. పాడి రైతులు తమ తమ గేదెలకు

ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ నంచర్ల డైరీ మేనేజర్ హజి శరీఫ్, సూపర్ వైజర్ చిన్నయ్య, పాల సేకరణ ప్రతినిధి సత్యారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

దళిత సంఘాల డిమాండ్

మెదక్ - జోగిపేట రహదారిపై రాస్తారోకో

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను కించపరిచిన అమిత్ షా 24 గంటలలో ఈ దేశ ప్రజలకి బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలో దళిత సంఘాలు గురువారం రోడ్డెక్కి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని, అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. అలాగే అమిత్‌షాపై దేశద్రోహం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ అంటే అందరివాడన్నారు. భారతదేశ మౌలిక రాజకీయ నిర్మాణాన్ని చారిత్రక భౌతిక వాదంతో విశ్లేషించిన తత్వవేత్త అంబేద్కర్ అని... అన్నీ కలిపి వెరసి సాంఘిక విప్లవకారుడు అంబేద్కర్

అన్నారు. ఇప్పటికే మీకు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్లు దక్కకుండా దింపుడు గాలం మీద ఉన్నారని, ఇకనైనా మీ బుద్ధి మార్చుకోకపోతే ఈ దేశ ప్రజలు మీకు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. వెంటనే కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. లేనియెడల ప్రధానికి కూడా అంబేద్కర్ అంటే గౌరవం లేదని ఈ దేశ ప్రజలకు రుజువు అవుతుందన్నారు. ఈ సందర్భంగా మెదక్ - జోగిపేట రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి నిరసనకార్లకు నచ్చజెప్పి ట్రాఫిక్ క్లియరెన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి, ఆకుల పెంటయ్య, సీనియర్ జర్నలిస్టు గామిని జైపాల్, బిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జీ యెహన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్నగారి కృష్ణ, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బంగరిగల్ల దుర్గయ్య, జిల్లా యువసేన నాయకులు, బాబయ్య, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, రవి, రమేష్, దళిత నాయకులు గంగరాములు, కే గంగరాములు, లక్ష్మణ్, బ్యాగరి భూమయ్య, ప్రశాంత్, ఏసు, జాను, నితిన్, ముత్యాలు, మల్లేశం, లకన్, తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చేంజ్ మేకర్స్ అవార్డు

● అవార్డు అందుకున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చేంజ్ మేకర్స్ అవార్డు వరించింది. 2022 నుంచి 2024 వరకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపాలిటీలకు ఈ అవార్డును గురువారం అందజేశారు. ఢిల్లీలోని సిల్వర్ హెూక్ హాల్‌లో సీఎస్ఈ - ఎంవోహెచ్‌యుఏ సంయుక్తంగా నిర్వహించిన చేంజ్ మేకర్స్ కన్క్లేవ్ కార్యక్రమంలో సీఎస్ఈ డైరెక్టర్ సునీత నరైన్ చేతుల మీదుగా తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 19, (జనం సాక్షి) :

సఫాయి కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు సఫాయి కార్మికుల కుటుంబాలకు అందేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, కార్మికులను ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ సంస్థల్లో నియమించి వారికి స్వయం ఉపాధి కల్పించాలని, ప్రధానమంత్రి బీమా యోజన పథకం పై కార్మికులకు మరింతగా అవగాహన కల్పించాలని, ప్రతి కార్మికుడు బీమాలో చేరేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని.."జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేష్ ఆదేశించారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ రూపేష్ కుమార్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి జిల్లాలోని సఫాయి కార్మికులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు వారి కుటుంబాలకు అందేలా గుర్తించి

జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం వెంకటేష్

చైర్మన్ ను ఘన స్వాగతం పలికిన కలెక్టర్ క్రాంతి, ఎస్పీ రూపేష్

స్వయం ఉపాధి కల్పించాలని చైర్మన్ అధికారులకు సూచించారు. నెల రోజుల్లో జిల్లాలోని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, ఈపీఎఫ్ ఖాతా నెంబర్లు అందజేయాలని ఆదేశించారు. నిబంధనల మేరకు కార్మికులకు భద్రత కిట్లు, మాస్కులు, సబ్బులు, నూనెలు, షూ, గ్లౌజులు, యూనిఫామ్, తదితర సామాగ్రిని అందించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 01124648924 కు ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఏడాదికి రెండు సార్లు కార్మికులకు వైద్య పరీక్షల నిర్వహించి అవసరమైన వైద్య చికిత్స అందేలా సంబంధిత మున్సిపల్ అధికారులు దృష్టి
సారించాలని చైర్మన్ ఆదేశించారు. మహిళా కార్మికుల కోసం ప్రత్యేకమైన కమిటీలను
ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవరావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్,
డిఆర్ఓ పద్మజారాణి, బిసి సంక్షేమ అధికారి జగదీష్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, జిల్లా విజిలెన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్పష్టంగా, వేగంగా పూర్తి చేయాలి

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

చారకొండ, డిసెంబర్ 19 (జనంసాక్షి)

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని జూపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్, వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందన్నారు, అధికారులు ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్ లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంపీ ఓ వెంకటేష్, పంచాయతి కార్యదర్శి శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

భూమి కోల్పోయిన రైతులకు ప్లాట్ల పట్టాలు పంపిణీ

కొడంగల్, డిసెంబర్ 19(జనం సాక్షి)

మెడికల్, వెటర్నరీ కళాశాల నిర్మాణంలో భూములు కోల్పోతున్న అప్పాయిపల్లి రైతులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాల పంపిణీని ప్రారంభించింది.గురువారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తహసిల్దార్ విజయ్ కుమార్,సబ్ రిజిస్టర్ రవికాంత్ కొడంగల్ మండలం అప్పాయిపల్లి శివారులోని సర్వే నెంబర్ 19లో డిటిసిపి లేఅవుట్ ద్వారా ప్రభుత్వమే రైతులకు ఫ్రీగా రిజిస్ట్రేషన్ చేసి రైతులకు ప్లాట్ల పట్టాలను అందజేశారు.

రంగంపేట పీహెచ్ సీకి 108 అంబులెన్స్ మంజూరు చేయాలి

మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 19 (జనం సాక్షి):

మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్ ను మంజూరు చేయాలని దళిత యువరత్న అవార్డు గ్రహీత, ఎనగండ్ల మాజీ ఉపసర్పంచ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. రంగంపేటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొమ్మిది గ్రామాలు ఉన్నాయని మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని, 108 అందుబాటులో లేక గాయాల బారిన పడ్డ వారికి సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం 108 అంబులెన్స్ ను మంజూరు చేయాలని కోరారు. కొల్చారం మండల కేంద్రానికి 108 అంబులెన్స్ ను మంజూరు చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు యోహాన్ తదితరులు పాల్గొన్నారు

హూ ఇస్ ద బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్..?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిలదీసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :

హూ ఇస్ ద బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్..?, అని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిలదీశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో.. బిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ ఆదేశాలను గౌరవించకుండా చీటికిమాటికి సభను అడ్డుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లోర్ లీడర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే వారి ప్రశ్నలకు తాము సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇతర ప్రతిపక్షాల ఫ్లోర్ లీడర్స్ అడిగిన ప్రశ్నలకు తాము సమాధానం చెబుతున్నామని, మీ ఫ్లోర్ లీడర్ ఎక్కడ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలి

- సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్.

పిట్లం,డిసెంబర్19,(జనం సాక్షి)

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం సబ్ కలెక్టర్ కిరణ్మయి కొపిశెట్టి పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.వచ్చిన దరఖాస్తులను కచ్చితంగా పూర్తి చేయాలి అని తెలిపారు.ఉదయం,సాయంత్రం సర్వర్ వేగంగా వస్తుంది అని,ఆ సమయాల్లో సర్వేను ఎక్కువగా చేయాలని సూచించారు.అక్కడి నుండి చిన్నకొడప్గల్ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వేణుగోపాల్,మండల అభివృద్ధి అధికారి కమలాకర్, గిర్దావర్ శీతల్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

నోడల్ అధికారులు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులు తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వివిధ విభాగాలలో 12 మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారిగా రెవెన్యూ డివిజనల్ అధికారిని, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక అధికారిని, ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారిగా జిల్లా రవాణా అధికారిని, శిక్షణా నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారిని, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మోడల్ కోడ్ అమలు, ఖర్చు అకౌంట్ నిర్వహణ నోడల్ అధికారిగా డి.ఆర్.డి.ఓ ను, ఎన్నికల వ్యయం పర్యవేక్షణ నోడల్ అధికారిగా జిల్లా సహకార అధికారిని, అబ్జర్వర్ల నోడల్ అధికారి గా జిల్లా పౌర సరఫరాల అధికారిని, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా జడ్.పి.సి.ఈ.ఓ ను, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారిని, హెల్ప్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం నోడల్ అధికారిగా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ను, రిపోర్ట్స్, రిటర్న్స్ నోడల్ అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆయా పనుల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై పాలకుల మాయమాటలు

వనపర్తి,డిసెంబర్19(జనంసాక్షి)

రైతుబంధు ఎగవేతకు సర్కార్ కుయుక్తులు

వనపర్తి జిల్లాలో 15 వేల రైతుల రుణాలు మాఫీ కాలే

రూ. 2లక్షలలోపు ఉన్న రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేశామని పాలకులు రైతులను మోసం చేస్తున్నారని వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు లక్ష్మారెడ్డి,పలుస రమేశ్ గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో గురువారం బీఆర్ఎస్ ఏర్పాటుచేసిన వనపర్తి అసెంబ్లీ నియజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.మొదటి ప్రాధాన్యతగా రుణమాఫీ చేస్తామని రైతులను నమ్మించి పెద్ద ఎత్తున ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి రైతాంగానికిచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. పూర్తిస్థాయిలో రెండు లక్షల రూపాయల పంట రుణాలు మాఫీ అయిన ఒక్క గ్రామాన్ని చూపాలని డిమాండ్ చేశారు. మసిబూసి మారేడు కాయలు చేయడం తప్పా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటు పడుతున్న దాఖలాలు లేవన్నారు.వనపర్తి నియోజకవర్గం లో రైతుబంధు తీసుకున్న రైతులు 90 వేల మంది ఉన్నారని,కాని రుణమాఫీ కింద 43, 601 మందిని మాత్రమే అర్హులుగా ప్రకటించారని, మిగతా రైతులు ఎక్కడికి పోయారో ప్రభుత్వం జవాబు చెప్పాలని కోరారు.వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు లక్ష లోపు రుణాలున్న రైతులు 30,136మంది మంది ఉన్నారని, వారిలో ఇప్పటివరకు 20,307 మందికి రుణమాఫీ జరిగిందని, ఇంకా 9829 మంది ఇంకా మిగిలి ఉన్నారని తెలిపారు.వనపర్తి నియోజక వర్గం లో ఇంకా 15,195 మంది రూ.2 లక్షల ల రుణాలు మాఫీ కాని రైతులు ఉన్నారని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో జిల్లాలో 93 వేల మంది రైతులకు 907 కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో చెల్లించడం జరిగిందని, కాంగ్రెస్ సర్కార్ రైతుబంధును ఎగ్గొట్టడానికి కుయుక్తులు పన్నుతున్నదని ఆరోపించారు.అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ నియోజకవర్గానికి వెళితే అక్కడ ఉన్న దేవుళ్ళ మీద ఓట్లు వేసి కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రైతులను నమ్మబలికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కారని, ఇప్పుడేమో సాకులు వెతుకుతున్నారని విమర్శించారు.

పాలన మీద పట్టులేని పాలకులు రైతుభరోసాను వాయిదాలు వేస్తూ, వ్యవసాయ రంగ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి అబద్దాలు, మోసాలు ఇంకెంతో కాలం చెల్లవని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ శ్రేణుల నాయకులు రేవల్లి మాజీ ఎంపీపీ సేనాపతి, శ్రీరంగాపురం మాజీ ఎంపీపీ పృథ్వీరాజ్, జిల్లా గొర్ల కాపరుల సంఘం మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను విస్తరించాలి

రీజియన్ జనరల్ పోస్ట్ మాస్టర్ సుమిత అయోధ్య

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

పోస్టల్ సేవలను విస్తరించాలని రీజియన్ జనరల్ పోస్ట్ మాస్టర్ సుమిత అయోధ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావులను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాస్ పోర్ట్ సేవలు, పింఛన్లు తదితర పోస్టల్ సేవలపై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా జనరల్ పోస్ట్ మాస్టర్ సుమిత అయోధ్య మాట్లాడుతూ నీతి ఆయోగ్ లో భాగంగా భూపాలపల్లి జిల్లాను ఆకాంక్షాత్మక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో పోస్టల్ శాఖ నోడల్ అధికారిగా జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అందిస్తున్న ఫైనాన్షియల్ ఇన్క్లూజన్, సర్వీస్ డెలివరీపై దృష్టి సారించి ఈ ప్రాంతాలలో సేవలను సవాళ్లను అధ్యయనం చేయడం, గుర్తించిన సమస్యలు పరిష్కరించి, విస్తారమైన పోస్టల్ నెట్వర్క్ ద్వారా ఈ జిల్లాలో సేవల విస్తరణను మెరుగుపరచడానికి వ్యూహాలను సూచించడం ఈ పర్యటన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పర్యటన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలుతో సహా తపాలా సేవలను మరింత లక్ష్యంగా ప్రభావితవంతంగా అమలు చేస్తుందని ఆమె తెలిపారు.

ఓసి త్రీ గనుల బ్లాస్టింగ్ తో కోటగుళ్ళకు ముప్పు

గణపురం, డిసెంబర్ 19 (జనం సాక్షి):

పరశురాంపల్లి సమీపంలో ఉన్న ఓసి త్రీ గని వల్ల పరిసర గ్రామాల ప్రజలతో పాటు చారిత్రక కట్టడమైన కోటగుళ్ళకు ముప్పు పొంచి ఉందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓసి త్రీ గనుల వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గని ప్రారంభ సమయంలో సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీ ఒప్పందం చేసుకున్న విధంగా కాకుండా ఎక్కువ మోతాదులో బ్లాస్టింగ్ చేయడం వల్ల గణపురం మండలంలోని గ్రామాలే కాకుండా సుమారు పది కిలోమీటర్ల వరకు బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుందన్నారు. కేవలం గణపురం కోటగుళ్ళకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓసి త్రీ వల్ల ఆలయానికి ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రామప్ప నుండి గణప సముద్రం సరస్సుకు వచ్చే గ్రావిటీ కెనాల్ త్వరితగతిన పూర్తి చేసి నీటిని గణప సముద్రానికి తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఓసి త్రీ నిర్వాసితులకు వెంటనే ఎకరాకు 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించాలన్నారు.

బ్లాస్టింగ్ తీవ్రతను వెంటనే తగ్గించాలి
భూ నిర్వాసితులకు వెంటనే పరిహారం అందించాలి
గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రానికి నీటిని తరలించాలి
భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపసముద్రం సరస్సు ఆయకట్టు కాలువలు సరిగా లేకపోవడం వల్ల చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి కాలువలకు మరమ్మతులు చేపట్టాలని గండ్ర అన్నారు. గతంలో కోట గుళ్ళ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తాము అధికారంలో ఉన్న సమయంలోనే కోట గుళ్ళు ఆలయానికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకుని అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి గతంలోనే నిధుల కోసం వినతులు సమర్పించామని ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం రామప్ప తో కలిపి కోటగుళ్ళు గణప సముద్రం సరస్సుకు నిధులు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి , బైరగాని కుమారస్వామి గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గంజి జెన్నయ్య దేవేందర్ రావు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కొండా మురళికి చిత్తశుద్ధి ఉంటే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాలి

బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి)

అజం జాహిబ్ మిల్ స్థలంపై ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి విలేకరుల సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కి చిత్తశుద్ధి ఉంటే కార్మిక భవనానికి వెంటనే శంకుస్థాపన చేయాలి. మీరు చేసిన వ్యాఖ్యలకు స్వచ్ఛందంగా కార్మికుల తరఫున స్వాగతిస్తున్నాం అన్నారువరంగల్లో కార్మికులకు అందరికీ చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు..దీనికి స్పందించిన ప్రతి ఒక్కరికీ కృజ్ఞతలు..3, 4 రోజులలో కార్మికుల భవనానికి నిధులు కేటాయించాలి..సిటీ నడి ఒడ్డున ఇలా జరగడం సరికాదు అన్నారుమళ్ళీ ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోని, విరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.. ప్రభుత్వం లో ఉన్న అధికారులు 70సంవత్సరాల చరిత్ర గల భూమికి ఎలా అనుమతులు ఇచ్చారు, అనుమతి ఇచ్చిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేశారురాజిరెడ్డి కి వారసులు లేరు..దీనికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలి. ఇట్టి స్థలంని కబ్జా చేసిన వ్యాపారవేత్త తొ స్వచ్ఛందంగా ప్రకటన చేపించాలి అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, వంగల సమ్మిరెడ్డి, వన్నల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, కాసు శిల్ప, ఎరుకల రమణారెడ్డి, సిద్ధం నరేష్, తాబేటి వెంకట్ గౌడ్, కృష్ణ కిషోర్, మార్టిన్ లూథర్, కనుకుంట్ల రంజిత్, మహేష్, కర్నే రవీందర్, గడల కుమార్, బోరిగం నాగరాజు,కొమకుల నాగరాజు, ఇనుముల అజయ్ గోవింద్ సింగ్, సతీష్ కట్టర్, ఆకుతోట రాజు,తోట సురేష్, సమ్మెట శ్రీనాథ్, తమ్మిశెట్టి క్రాంతి, బైరి హరీష్, కందుకూరి శ్రీనివాస్ రామ నాగార్జున, జన్ను నాగరాజు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిని గుర్తించి మందులతో నయం చేయాలి

డాక్టర్ రాజేశ్వరి తెలంగాణ స్టేట్ ఐఆర్ఎల్ టీం ఎపిడెమియాలజిస్ట్

గోవిందరావుపేట (జనంసాక్షి)

క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి మందులతో వెంటనే నయం చేయాలని తెలంగాణ స్టేట్ అయిఆర్ఎల్ టీం ఏపీడెమియాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి అన్నారు. గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ కేంద్రాలను డాక్టర్ రాజేశ్వరి తనిఖీ చేయడం జరిగింది. నూతనంగా బాధ్యతలు తీసుకున్న జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిని త్వరగా గుర్తించడం మరియు వారికి మందులు ఇచ్చి త్వరగా నయం చేయటం గురించి మాట్లాడడం జరిగింది.ఆ ఐ ఆర్ ఎల్ టీంలో డాక్టర్ నవీన్ మైక్రోబయాలజిస్ట్ అనురాధ గారు మరియు దుర్గారావ డిపిపిఓ సమ్మయ్య ఎస్ టి ఎస్ రాజు ఎస్టిఎల్ఎస్ చంద్రమౌళి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

పి.ఏ.పల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : పి.ఏ.పల్లి మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.మీ ఇంటిలో ఎంత మంది నివసిస్తున్నారని,మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే ఎక్కడ నిర్మించుకుంటారని,మీ ఇంటిలో వికలాంగులు, ఒంటరి మహిళలు,వితంతువులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను తన ఫోన్లో పంచాయతీ సెక్రటరీ ఫోన్ నెంబర్ ను నమోదు చేసి ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రత్యక్షంగా ఓపెన్ చేసి పరిశీలించారు.ఆన్లైన్ దరఖాస్తుదారుల సమాచారాన్ని ఎలా పొందుపరుస్తున్నారని చూశారు.అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆమె అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,పి.ఏ.పల్లి ఎంపీడీవో చంద్రమౌళి ఉన్నారు.

రద్దు చేసిన బస్సులను కొనసాగించాలి

- ఆర్టీసీ డిపో ముందు సిపిఎం ధర్నా
- డిసెంబర్ నెలాఖరుకు బస్సులు పునరుద్ధరిస్తాం...
- డిపో మేనేజర్ హామీ

భద్రాచలం డిసెంబర్ 19 (జనంసాక్షి) : భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుందని ఇటువంటి నిర్ణయాలు ఆర్టీసీ ఆర్.ఎం, భద్రాచలం డిఎం లు తీసుకోవడం సరైనది కాదని, రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, భద్రాచలం డిపోలో కార్మికులపై ఆర్టీసీ డిఎం వేధింపులు ఆపాలని, సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ధర్నా వద్దకు ఆర్టీసీ డి.ఎం తిరుపతిరావు వచ్చి డిసెంబర్ నెల చివరినాటికి రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని, కార్మికుల సమస్యలపై జేఏసీ నాయకులతో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు మాట్లాడుతూ అనేక రాష్ట్రాల నుంచి భద్రాచలం వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రయాణం దూరం అవుతున్న పరిస్థితి ఏర్పడుతుందని, భద్రాచలం నుండి బి హెచ్ సి ఎల్, కెపిహెచ్బి, చెన్నై, శ్రీశైలం తదితర బస్సులు రద్దు చేయడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు ట్రావెల్స్ వైపు వెళ్లి అధిక భారాన్ని మోయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. మణుగూరు, కొత్తగూడెం, సత్తుపల్లి తదితర డిపోల నుండి మియాపూర్ వరకు మూడు మస్టర్లతో బస్సులు నడుపుతున్నప్పుడు భద్రాచలం నుంచి నడపడానికి వస్తున్న ఇబ్బంది ఏమిటి అని వారు ప్రశ్నించారు. గత నెల రోజుల క్రితమే సిపిఎం పట్టణ కమిటీ ఆర్టీసీ భద్రాచలం డిఎంకు వినతిపత్రం సమర్పించినా స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఆర్టీసీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నడపాలి, తప్ప కేవలం లాభాలు మాత్రమే చూడకూడదు అని అన్నారు. ముఖ్యమైన ప్రాంతాలకు బస్సులు రద్దు చేయడం వల్ల ప్రైవేటు ట్రావెల్స్ పెరిగాయని ఇది పరోక్షంగా ప్రైవేటు ట్రావెల్స్ కి గులాంగిరి చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ ముందు నిలుపుదల చేసి ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతుంటే చూస్తూ ఎలా ఊరకుంటారని ప్రశ్నించారు. కార్మికులకు పని భారం పెంచుతూ కార్మికుల శారీరకంగా మానసికంగా ఒత్తిడికు గురయ్యే పద్ధతుల్లో వ్యవహరించడం సరైనది కాదని, కార్మికులకు అనారోగ్యం సందర్భంలో హాస్పటల్ కు స్వయంగా డిపో మేనేజరు లెటర్ ఇచ్చి పంపవలసిన బాధ్యత ఉందని అది కూడా ఇక్కడ జరగడం లేదని అన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయకుంటే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు యుస్తెల జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, ఎస్ .డి.ఫిరోజ్, ఏ రత్నం, ఏ జేగౌతమి, వై. పూర్ణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్వేల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 19 (జనంసాక్షి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని సర్వేల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశంను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఉదయం రాగిజావ కాళ్ళ మీద పడి శివరాత్రి శామ్యూల్ అనే 8వ తరగతి విద్యార్థి, తోపాటుగా వంట మనుషులపై రాగిజావ పడడంతో తీవ్ర గాయాలపాలై, హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో గురువారం ఉదయం అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గురుకుల పాఠశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అంతేకాకుండా పిల్లల తల్లిదండ్రులు కూడా ప్రిన్సిపాల్ వెంకటేశం వ్యవహార శైలిపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ప్రమాదంలో ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని, తెలుసుకొని జిల్లా కలెక్టర్ ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణ భూభారతి తోటే..భూమి హక్కుల పరిరక్షణ సాధ్యం..

- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- చింతకుంట్ల వెంకన్న... మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

తుంగతుర్తి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ భూభారతి చట్టంతో రైతుల సమస్యలు తీరిపోతాయని ఇది రైతులకు చుట్టంలాగా పనిచేస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. గురువారం తుంగతుర్తిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన ధరణి వ్యవస్థ తప్పుల తడకగా మారి రైతుల ఉసురు తీసిందని విమర్శించారు దీంతో అనేక ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందన్నారు .ఈ కొత్త చట్టంతో రైతులకు భూ యజమానుల హక్కుల రక్షణ భద్రత కల్పిస్తుందన్నారు. రైతులకు ఏదైనా భూ సమస్య ఎదురైతే ఈ చట్టంలో ఉచిత సలహాలు పొందేందుకు వీలు కల్పించిందని అన్నారు భూవివాదాలకు కోర్టుల చుట్టూ తిరగకుండా జిల్లా స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు ధరణి పోర్టల్ వ్యవస్థతో ఎన్నో ఎకరాలను ప్రభుత్వం పెద్దలు మింగారని అన్నారు ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఏవిధంగా ఉంటుందో ప్రతి రైతు భూమికి ప్రత్యేక సంఖ్య తో కూడిన భూ ఆధార్ ఉంటుందన్నారు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధరణి పోర్టల్లోని లోపాలను సరిదిద్దుతూ. కొత్త చట్టాన్ని రూపుదిద్దడం హర్షించదగ్గ విషయం అన్నారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కవులు .కళాకారులు. మేధావులకు శాసనసభ్యులకు సలహాలు. సూచనలు చేసి ఈ చట్టాన్ని రూపొందించినందుకు తెలంగాణ సమాజ హర్షిస్తుందన్నారు.

ఇల్లందులో సమీక్ష సమావేశం

ఇల్లందు, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకం తీసుకొచ్చింది. అందులో భాగంగానే ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులతో నేడు ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు డీఈ మురళి. సర్వే నిర్వహిస్తున్న క్రమంలో అధికారులకు తలెత్తే సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ఎవరు కూడా నష్టపోకుండా సర్వే సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. 76 జీవో పట్టాలతోనే కాకుండా సాదాబాయినమ తో కూడా సర్వే నిర్వహించాలని కోరారు. కొంతమంది ప్రజలకు మీ వార్డ్ అధికారి దగ్గర మీ పేరు రాకపోతే వేరే వార్డులో అధికారి దగ్గర పేరు వచ్చినట్టయితే మీ ఇంటికి వచ్చి సర్వే నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహించేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులకి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ సుధీర్ వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణిలో క్రీడా సంరంబం

ఖమ్మం, డిసెంబర్ 19 (జనంసాక్షి) : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వార్షిక క్రీడ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ లో భాగంగా విద్యార్థులు నాలుగు హౌస్ల నుండి టీములుగా తయారై ఈ క్రీడల్లో పోటీపడ్డారు. కోకో బ్యాడ్మింటన్ వాలీబాల్ మొదలైన అవుట్డోర్ గేమ్స్ తో పాటు చెస్ పేరెంట్స్ మొదలైన ఇండోర్ గేమ్స్ ని కూడా ఆడించడం జరిగింది. ఈ క్రీడా ఉత్సవాల సందర్భంగా విద్యార్థుని విద్యార్థుల చేత మార్చి ఫస్టు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు ఎంత దోహదం చేస్తాయని శారీరక దారుణ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదుగుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ మురళీకృష్ణ ఖమ్మం వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాలుపంచుకున్నారు.

సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో రూరల్ విద్యార్థికి గోల్డ్ మెడల్స్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : నగరంలోని సర్దార్పటేల్ స్టేడియంలో ఈ నెల 17,18, తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో వరంగల్ క్రాస్ రోడ్ కేరళ హైస్కూల్లో చదువుతున్న ఏదులాపురం గ్రామానికి చెందిన వేమన మేఘ వర్షిత్, సింగిల్స్, డబుల్, మిక్స్ డబుల్స్ విభాగాల్లో, అద్భుత ప్రదర్శన కనబరిచాడు. డబుల్స్ విభాగంలో అబ్బూరి వినయ్తో కలిసి, విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించగా, మిక్స్ డబుల్ విభాగంలో వై. హంసినితో కలిసి మరో గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే సింగిల్స్ విభాగంలో మూడో స్థానంలో విజేతగా నిలిచి కాంస్య పథకాన్ని దక్కించుకున్నాడు. దీంతో మెగా వర్షిత్ కు మూడు పథకాలు వరించాయి. జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి తంబురి సునీల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాలను అందుకున్నాడు. ఈ పథకాలు సాధించిన పట్ల జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి మేఘ వర్షిత్ను పాఠశాల యాజమాన్యం, స్థానికులు అభినందించారు.

ఇకపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్

- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ పేరు మార్పు
- గుర్రంపోడు బ్యాంక్ మేనేజర్ సురేంద్రబాబు

గుర్రంపోడు, డిసెంబర్ 19 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవిబి)గా చెలామణిలో ఉంటూ సేవలు అందిస్తున్న బ్యాంక్ పేరు భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజిబి)గా మారనున్నదని నల్లగొండ జిల్లా గుర్రంపోడు బ్రాంచి మేనేజర్ సురేంద్రబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బ్యాంకులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకు పేరు మార్పును ఖాతాదారులు,ప్రజలు, రైతులు గమనించాలని కోరారు.అదేవిధంగా ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక కారణంగా బ్యాంక్ ఏటీఎం కార్డులు మార్చుకోవాలని, మొబైల్ బ్యాంకింగ్ కూడా మారుతుందన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మార్పులు చేర్పులు ఉంటాయని, అప్పుడు బ్యాంకింగ్ సేవలో అంతరాయం ఉంటుందని అన్నారు. ఈ అసౌకర్యాన్ని ఖాతాదారులకు తెలి యచేస్తూ అత్యవసర లావాదేవీలు డిసెంబర్ 27 తారీఖు లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సరంలో పూర్తిగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్గా మారుతుందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్

- ఈ నెల 31 లోపు ఇళ్ల దరఖాస్తులు పూర్తి చేయాలి
- ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కలెక్టర్

దేవరకొండ, డిసెంబర్ 19 (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం బట్టు గూడెం, పెద్దఊర మండల కేంద్రాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే సందర్భంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసిన దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి అప్లోడ్ చేసిన వివరాలను ఆన్లైన్లో పరిశీలించారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి

- గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం..
- పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచాలి
- వెంటనే కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలి
- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : గ్రామపంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు. గురువారం రోజున గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల చేత ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ అంటే ఒకే కార్మికుడు 500 మంది జనాభా కు పని చేయాలని జీవో తీసుకువచ్చారని అట్టి జీవో వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా కార్మికులతో పని చేయించుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలను అమలు చేసి వారికి ఈ.ఎస్.ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. కార్మికులు మరణించిన తర్వాత వారి కుటుంబానికి కేవలం పదివేల రూపాయలు అంత్యక్రియల పేరుతో ఇచ్చే, చేయి దులుపుకునే పరిస్థితి మన రాష్ట్రంలో ఉందని ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పిస్తూ ప్రమాద బీమా సౌకర్యాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కార్మికులు అప్పుచేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. వెంటనే కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కలకొండ బాబు, సలీం, స్వామి, జయమ్మ, శంకరయ్య, శారదమ్మ, కిష్టయ్య, ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులను సొంత పిల్లల్లాగా భావించి మంచి విద్యను అందించాలి

- భద్రాచలం ఐటిడిఏపిఓబి రాహుల్

భద్రాచలం, డిసెంబర్ 19 (జనంసాక్షి) : మీ పిల్లలను ఏ విధంగా చదివించుకుంటున్నారో గిరిజన పిల్లలను కూడా మీ పిల్లల భావించి చక్కటి విద్య అందించాలని, ఆ దిశగా స్పెషల్ ఆఫీసర్లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎస్సిఆర్పిలు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏపీఓబి. రాహుల్ అన్నారు. ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులు, ఏటీడీఓలు, హెచ్ఎం, ఎస్సీ ఆర్పీలతో ఉద్దీపకం వర్క్ బుక్స్ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు, పదవ తరగతి ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓనమాలలో వెనుకబడ్డ పిల్లలపై శ్రద్ధ చూపి వర్క్ బుక్ కంప్లీట్ అయ్యేవరకు పిల్లలకు నేర్పిస్తూనే ఉండాలని, పాఠశాలలో నేర్చుకున్నది ఇంటి వద్ద రాసుకున్న హోంవర్క్ ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా చూడాలని,పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపయింగ్ నిర్వహించి పిల్లలకు విద్య పట్ల మక్కువ కలిగేలా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని, ఆదివారం మినహాయించి ఇతర సెలవు రోజుల్లో కూడా పిల్లలకు స్పెషల్ తరగతులు తీసుకోవాలని, ఐదవ తరగతి వరకు చదివే పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్స్ చదివి దానిలోని పదాలు రాసేల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. పదవ తరగతి పిల్లల వందరోజుల యాక్షన్ ప్లాన్ పటిష్టంగా నిర్వహించాలని, స్పెషలాఫీసర్లు హెచ్ఎంలు బి సి డి గ్రూప్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని, పాఠశాల నుండైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, స్పెషల్ ఆఫీసర్లు, ఏసీఎంవో రమణయ్య, రాములు, ఏటీడీవోలు జహీరుద్దీన్,సత్యవతి, చంద్రమోహన్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ బంపర్ ఆఫర్..

అన్నింటికంటే ఎక్కువగా 9.25 శాతం వడ్డీ..

చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. కొంత కాలంగా ఎన్నో స్పెషల్ స్కీమ్స్ తెస్తూ వీటిపై సాధారణ డిపాజిట్ల కంటే కూడా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. మరి ఇప్పుడు ఒక బ్యాంకు ఇతర చాలా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇంకా ఎక్కువ వడ్డీ వస్తోంది. దీంట్లో ఇప్పుడు రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను వరుసగా పెంచుకుంటూ పోయిన నేపథ్యంలో బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లను పెంచి ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచుతూ కస్టమర్లకు ఉపశమనం కల్పిస్తున్నాయి. 2022 మార్చి నుంచి చూస్తే గతేడాది మే వరకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్ల వరకు పెంచి 6.50 శాతానికి చేర్చింది. ఈ క్రమంలోనే బ్యాంకులు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందిస్తూ వస్తున్నాయి. కొన్ని బ్యాంకులేమో స్పెషల్ డిపాజిట్ స్కీమ్స్ కూడా ప్రారంభించి ఇంకా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. ఇప్పుడు ఒక బ్యాంకు డిపాజిట్లపై అన్నింటికంటే ఎక్కువ మొత్తంలో వడ్డీ అందిస్తోంది. గరిష్టంగా 9.25 శాతం వడ్డీ ఇస్తుండటం విశేషం. ఈ బ్యాంకు గురించి తెలుసుకుందాం. అదే సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్. రూ. 2 కోట్లకు లోబడిన డిపాజిట్లపై ఈ బ్యాంకులో వడ్డీ రేట్లు ఇప్పుడు చూద్దాం. 2024, మార్చి 1 నుంచి ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు కనిష్టంగా 4 శాతం నుంచి గరిష్టంగా 9.01 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 4.50 శాతం నుంచి అత్యధికంగా 9.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 7-14 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు ఈ బ్యాంకులో 4 శాతం వడ్డీ వస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు 4.50 శాతం వడ్డీ వస్తోంది. సాధారణంగానే ప్రతి డిపాజిట్‌పైనా సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఆఫర్ చేస్తోందీ బ్యాంకు. 15-45 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు 4.25 శాతం, 46-90 రోజుల పై 4.50 శాతం, 91 రోజుల నుంచి 6 నెలల డిపాజిట్లపై 5 శాతం, 6 నెలల నెలల నుంచి 9 నెలల ఎఫ్‌డీపై 5.50 శాతం వడ్డీ అందుతోంది. 9 నెలల నుంచి ఏడాది లోపు వ్యవధి డిపాజిట్లపై ఈ బ్యాంకులో 6 శాతం వడ్డీ అందుతుండగా.. ఏడాది టెన్యూర్ ఎఫ్‌డీపై 6.85 శాతం వడ్డీ అందుతోంది. ఏడాది నుంచి 15 నెలల ఎఫ్‌డీపై 8.25 శాతం వడ్డీ వస్తోంది. 15 నెలల నుంచి రెండేళ్ల ఎఫ్‌డీపై 8.50 శాతం, రెండేళ్ల నుంచి రెండేళ్ల ఒక రోజు పై 8.60 శాతం వడ్డీ వస్తుండగా.. రెండేళ్ల 2 రోజుల డిపాజిట్‌పై 8.65 శాతం వడ్డీ వస్తుంది. ఇక అత్యధికంగా రెండు సంవత్సరాల ఒక నెల అంటే 25 నెలల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ బ్యాంకు ఎక్కువగా జనరల్ సిటిజెన్స్‌కు 9.01 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ వస్తుంది. ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.

ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.

3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్..

ఈ 2 బ్యాంకుల్లో 7.25 శాతం వడ్డీ..

మీరు నెల నెలా చిన్న మొత్తాల్లో డబ్బులు పొదుపు చేయాలనుకుంటున్నారా? బ్యాంక్ ఆఫ్ బరోడా సహా మరో బ్యాంకు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్ స్కీమ్ పై గరిష్ఠ వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. మరి ఇందులో నెలకు రూ. 5 వేలు కడితే మెచ్యూరిటీ తర్వాత ఎంతొస్తుంది? ఓసారి తెలుసుకుందాం. మన దేశంలో సంప్రదాయ పెట్టుబడి మార్గాల్లో నెల నెలా డబ్బులు పొందుపు చేసుకునేందుకు అవకాశం కల్పించే రికరింగ్ డిపాజిట్లు మంచి ప్రజాదరణ పొందాయి. దాదాపు అన్ని బ్యాంకులు, పోస్టాఫీ సుల్లోనూ రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవవచ్చు. తమకు నచ్చిన విధంగా ఇందులో నెల నెల డబ్బులు జమ చేసుకోవచ్చు. మెచ్యూరిటీ తర్వాత ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునేం దుకు ఈ స్కీమ్ ఉపయోగపడుతుంది. అయితే, మంచి వడ్డీ రేటు కల్పించే బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం ద్వారా అదనపు ప్రయోజనం పొందవచ్చు. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ డిపాజిట్లపై మంచి వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. సాధారణంగా ఆర్‌డీ డిపాజిట్ టెన్యూర్లు ఏడాది నుంచి 10 ఏళ్ల వరకు ఉంటాయి. నెల నెల స్థిరమైన నగదు జమ చేయాల్సి ఉంటుంది. అయితే, ఇందులో వచ్చే వడ్డీ పై ట్యాక్స్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఈ వడ్డీ ఆదాయం అనేది మీ పన్ను ఆదాయానికి జమ చేయడం జరుగుతుంది. దీని ప్రకారం మీ పన్ను శ్లాబులు నిర్ణయిస్తారు. అయితే, ప్రస్తుతం బ్యాంకులు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్లపై 6.25 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్‌పై గరిష్ఠందా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. దీని ప్రకారం నెలకు రూ. 5 వేల చొప్పున జమ చేసుకుంటూ వెళ్తే 7.25 శాతం వడ్డీ రేటుతో.. 3 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 2,01,474 వరకు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, మీరు జమ చేసే డబ్బుల ఆధారంగానే మీకు వచ్చే రాబడి అనేది ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఎక్కువ మొత్తంలో జమ చేస్తే పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడుతుంది. మరోవైపు.. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ కలిగిన రికరింగ్ డిపాజిట్ ఖాతాలపై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. మీరు యాక్సిస్ బ్యాంకులో 3 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుని నెల నెలా రూ. 5 వేల చొప్పున డిపాజిట్ చేసినట్లయితే.. మీకు మెచ్యూరిటీ తర్వాత 7.10 శాతం వడ్డీ రేటుతో మొత్తం కార్పస్ రూ. 2,01,002 అందుతాయి. అలాగే మరో ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ గల ఆర్‌డీ ఖాతాపై 7 శాతం వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ఈ మూడు బ్యాంకుల్లో మీరు నెలకు రూ. 5 వేల చొప్పున రికరింగ్ డిపాజిట్ ఖాతాలో జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత మీ చేతికి రూ. 2,00,688 వరకు అంతే అవకాశం ఉంది.

ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ

దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

ముంబయి,: మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కోంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్- అరచేతిలో వైకుంఠమా?

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్ .. నియో లిబరల్ విధానాలు మరింత త్వరితగతి అమలుకు రోడ్ మ్యాప్. అడ్డూ అదుపు లేని కార్పోరేట్ దోపిడీకి రెడ్ కార్పెట్. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్-2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ-కార్పొరేట్ విధానాల కలబోత కాగా.. అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలందరికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి- ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి-4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు? పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)? నాలుగు 'పి' ల ఫార్ములా తెర మీదికి తెచ్చారు. అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చినట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర పి-4 సిద్ధాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ అందుకు భిన్నమైంది కాదు.

అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా

బ్లూ దుస్తులతో కాంగ్రెస్ నాయకుల నిరసన

న్యూఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.

రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు.

పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది.

రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు

పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.

సహజీవనం తప్పుడు విధానం : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ: సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

బీజేపీ ఎంపీలు తోయడం వల్లే కిందపడిపోయా : మల్లిఖార్జున్‌ఖర్గే

న్యూఢిల్లీ:పార్లమెంట్ ఆవరణలో గురువారం బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగింది. ఆ ఘటనలో బీజేపీ ఎంపీలు గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే బీజేపీ ఎంపీలు నెట్టివేయడం వల్ల.. తాను కూడా కింద కూలినట్లు కాంగ్రెస్ ఎంపీ, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. బీజేపీ ఎంపీలు మకర ద్వారం వద్ద తనపై భౌతిక దాడి చేసినట్లు ఆరోపించారు. ఆ సమయంలో తన మోకాళ్లకు గాయమైనట్లు పేర్కొన్నారు. ఆ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని ఆయన స్పీకర్‌ను కోరారు.

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) :

అమిత్ షా పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
దేవుణ్ణి పూజిస్తాం.. అంబేద్కర్ ను గౌరవిస్తాం..
దేవుడు అంబేద్కర్ మధ్య చిచ్చు పెట్టి ఎగతాళి గా మాట్లాడిన వ్యక్తి అమిత్ షా.
నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

దేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిచి వేశాయని, బిజెపి నాయకత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి, అమిత్ షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేవుడు వేరు అంబేద్కర్ వేరు అని దేవుని పూజిస్తాం అంబేద్కర్ను గౌరవిస్తామని చెప్పారు. దేవుడు అంబేద్కర్ మధ్య చిచ్చుపెట్టిన రాజ్యాంగంపై అవగాహన లేని వ్యక్తి కేంద్ర మంత్రి పదవిలో ఉండటం దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అభివర్ణించారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వాఖ్యానించిన అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అమిత్ షా అవమానపరిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బిజెపి, ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం రిజర్వేషన్లను సమీక్షించాలని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని, మొన్నటి ఎన్నికల సమయంలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అమరులపై ఇలా బిజెపి ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఈ దేశంలో గొంతెత్తిన ప్రతి ఒక్కరిపై బిజెపి నేతలు అక్కసుతో మాట్లాడుతున్నారని ఇదోరకం నయా దందాకు తెరలేపారని విమర్శించారు. ఇలాంటి నీచ వ్యాఖ్యలు దౌర్భాగ్యపు పనులు మానుకోకుంటే భవిష్యత్తులో బిజెపికి అడుగడుగున గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, నాయకులు సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆర్న మల్లేశం, మేకల నర్సయ్య, గంట శ్రీనివాస్, కాషెట్టి శ్రీనివాస్, మెండి చంద్ర శేఖర్, కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, ముల్కల కవిత, సలీం,జ్యోతి రెడ్డి, రజితా రెడ్డి, మెరాజ్, అస్తపురం తిరుమల, మహాలక్ష్మి, శేహెన్న,అష్రాఫ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూత్ పెడరేషన్ ఆధ్వర్యంలో "కరీంనగర్ టి 10 లీగ్ క్రికెట్ మ్యాచ్ " నిర్వహణ

కరీంనగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :

కరీంనగర్ టి 10 లీగ్ క్రికెట్ మ్యాచ్ తెలంగాణ యూత్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొన్నం శివగౌడ్ ఆర్గనైజేషన్లో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నాలుగు జిల్లాల నుండి 40 క్రికెట్ జట్టులు కరీంనగర్ లోని రా%శీ%పూర్ గిద్దె పెరుమాండ్ల గ్రౌండ్ లో 10 రోజులు హోరా హోరుగా క్రికెట్ మ్యాచ్ ల పోటీలు నిర్వహించారు. కప్ ప్రదానోత్సవ సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... క్రీడల వలన శరీర దారుఢ్యం , మానసిక ఉల్లాసం కలుగును, ఆటలలో పాల్గొనడం ముఖ్యమని గెలుపు ఓటములు దైవాదీనమన్నారు. క్రికెట్ మ్యాచ్ కప్ దాతలు డా. బండారు రాజకుమార్, మర్రి సతీష్, బత్తిని అనిల్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గంగాధర్ రెడ్డి లు. ఆటలలో గెలుపొందిన మొదటి విన్నర్ జిఆర్ 11వ రాజేశం, 2వ విన్నర్ రహమత్11వ షాఫీక్ టీం, 3వ విన్నర్ ఎస్పీ 11వ పొన్నం శివ టీం, 4వ విన్నర్ ఆర్సిఎ దిలీపు రెడ్డి టీం లు.ఆర్గనైజర్స్ అనిల్ నాయక్, ఉదయ్, నవీన్, హన్మంతు ఆర్గనైజేషన్లో వందల మంది పాల్గొన్న క్రీడాకారుల ఆనందోత్సాహల మధ్య గెలుపొందిన క్రికెట్ మ్యాచ్ జట్లకు కప్ లను ప్రదానం చేశారు. కెప్టెన్ కు వాకర్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ రెండు వేల రూపాయలు నగదు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాకర్లు, ప్రజలు, క్రీడాకారులు, క్రికెట్ మ్యాచ్ కప్ దాతలు డా. బండారు రాజకుమార్, మర్రి సతీష్, బత్తిని అనిల్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గంగాధర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇబ్బందులు తీరుస్తా..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ

కాప్రా, డిసెంబర్ 19 (జనంసాక్షి) : కాప్రా జలమండలి ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జలమండలి ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు పి నారాయణ, సిబ్బంది ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ.. జలమండలి అధికారుల తప్పిదం వల్ల పెరిగిన జీతాలు చేతికి రావడం లేదని, ఒకే విధమైన పనిచేసినవారికి వేతనాలు, కేటగిరీ విషయంలో ప్రభుత్వం రూ.19,500 ప్రకటించిందని తెలిపారు. అధికారుల తప్పుల కారణంగా జీతాలు చాలక అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, జలమండలి ఎండి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇబ్బందులు తొలగించేలా చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కిరణ్ బాబు కుమార్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్, శ్యామ్, అనిల్, సరేష్, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖలో అవినీతి పరులను తొలగించాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ

గోవిందరావుపేట (జనంసాక్షి)

జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న అవినీతిపరులను తొలగించాలని, విద్యాశాఖను ప్రక్షాళన చేయాలి లేనిచోదశల వారి ఆందోళనలు చేపడుతాం అని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ పేర్కొంది.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకత్వం గురువారం సాయంత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయిలో సమావేశమై జిల్లా విద్యాశాఖలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలతో పాటు ఇటీవల వెలుగులోకి వచ్చిన ల్యాప్ టాప్ లు కంప్యూటర్ల గల్లంతు పై చర్చించడం జరిగింది. సుదీర్ఘ కాలంగా జిల్లాలో పనిచేస్తున్న విద్యాశాఖాధికారి తో పాటు ఉపాధ్యాయులుగా నియమించబడి అనేక సంవత్సరాలుగా విద్యా బోధనకు దూరమైన వారు విద్యాశాఖలో తిష్టవేసి పైరవికారులుగా అవినీతి పరులుగా మారి విలువలకు తిలోదకాలు ఇచ్చి విద్యాశాఖను భ్రష్ట పట్టించిన ఫలితమే కంప్యూటర్లు ల్యాప్ టాప్స్ మాయం కావడానికి ప్రధాన కారణమని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు శ్రీ చాపబాబు మాట్లాడుతూ గతంలో జిల్లా విద్యాశాఖాధికారి యుయస్పీసీకి ఇచ్చిన హామీ మేరకు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జయదేవ్ ను (ఏ.సి జి ఇ, జిల్లా సైన్స్ అధికారి)విధులనుండి తొలగించి పాఠశాల విధులకు పంపాలని డిమాండ్ చేశారు. అలాగే క్వాలిటీ కోఆర్డినేటర్ గా తాత్కాలికంగా నియమించిన మల్లారెడ్డిని తొలగించి నిబంధనల ప్రకారం నియామకం చేపట్టాలని తెలిపారు.విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదని స్పష్టం గా ఉన్నప్పటికి జిల్లా విద్యాశాఖాధికారి ఒంటెద్దు పోకడలతో కొంతమందిని ఏండ్ల తరబడి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో,డి.సి..ఇ.బి లో పనిచేయించుకొంటున్నారని, వారిని వెంటనే రిలీవ్ చేసి,పాఠశాల విధులకు, పంపాలని యుయస్పీసీ డిమాండ్ చేస్తున్నది.నీడ్ బేస్డ్ కాకుండా కేవలం ఉపాధ్యాయుల సౌకర్యం కొరకు చేపట్టిన అక్రమ,మూచ్యువల్ డిప్యూటేషన్ల ను వెంటనే రద్దుచేయాలి.సమగ్రశిక్షలో కాలం పరిమితి ముగిసిన కో ఆర్డినేటర్స్ ,జి.సి.డి.ఓ స్థానంలో అర్హులైన వారితో నియామకాల చేపట్టాలని యుయస్పీసీ పలుమార్లు విద్యాశాఖాధికారి గారికి ప్రాతినిధ్యం చేసిన తన ఇష్టానుసారం వారినే కొనసాగించడం వారి నియంతృత్వ ధోరణి సూచిస్తుందని తెల్పారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారి గారు ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రక్షాళనకు పూనుకోవాలి. సమస్యలను పరిష్కరించకుండా నాన్చుడు ధోరణి అవలంబించి నట్లయితే ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా బాధ్యులు వాసుదేవ రెడ్డి,గన్ రెడ్డి ఆదిరెడ్డి,హట్కర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి)

నగర వ్యాప్తంగా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పరిష్కరించడమే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా 14 వ డివిజన్ లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. టెలిఫోన్ క్వాటర్స్ సమీపంలో రెండు చోట్ల నగరపాలక సంస్థ కు చెందిన 16.50 లక్షల నిధులతో సీసీ రోడ్లు, ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగర వ్యాప్తంగా పేద ప్రజలు నివసించే డివిజన్ల ను ప్రాధాన్యత గా తీస్కోని పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యం గా నగరపాలక సంస్థ పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు కూడ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా మిగిలి పోయిన పనులు ఉంటే నెల రోజుల్లో పూర్తి14 వ డివిజన్ ను పూర్తి స్థాయిలో అభివృ ద్ధి చెందిన డివిజన్ గా మార్చు తామని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ లచ్చిరెడ్డి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

వేములవాడ నియోజకవర్గంలోని ప్రాజెక్టులను ముందస్తుగా నీటితో నింపండి.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (జనంసాక్షి)

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాజెక్టులకు సాగునీరు అందించాలని గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. అసెంబ్లీలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టులకు ఈ నెల చివరి వరకు సాగునీరు అందించాలన్నారు. నియోజక వర్గంలోని మల్కాపేట, ఫాజుల్ నగర్, చందుర్తి ప్రాజెక్టు, జోగపూర్ చెరువులను నీటితో నింపాలిసిందిగా నీటిపారుదల శాఖ మంత్రి కోరారు. ప్యాకేజ్ 9 లోని మల్కపేట రిజర్వాయర్లో 1 టిఎంసి నీరు ఉందని మరో టిఎంసి నీటిని నింపే ప్రక్రియ చేపట్టాలన్నారు. దీని ద్వారా వేములవాడ నియోజక వర్గంలోని రైతాంగానికి లబ్ధి చేకూరుతుం దన్నారు. ఇప్పటికే కలికోట సూరమ్మ ప్రాజెక్టు రిజర్వాయర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, కుడి ఎడమ కాలువల పనులు ప్రారంభం కావాల్సి ఉందని దీనికోసం జగిత్యాల జిల్లా కలెక్టర్ భూ సేకరణకు పబ్లిక్ నోటిఫికేషన్ ఇచ్చారని ,కుడి ఎడమ కాలువలో నష్టపోతున్న వారికి నష్టపరిహారం చెల్లించి, బొమ్మెన ప్రాజెక్ట్ కు నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే మల్కపెట రిజర్వా యర్లో నీటితో నింపి, నష్టపరి హారం మరియు నిధులు విడుదల చేస్తామన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో 33వ డివిజన్

అదనపు కలెక్టర్ కోరిన మద్దెల దినేష్

గోదావరిఖని (జనంసాక్షి)

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 33వ డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ ఇంచార్జీ కమీషనర్ కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం ఇంచార్జీ కమీషనర్ కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ పూర్తిగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి ఎక్కడ చూసినా సమస్యలు పుట్టగొడుగుల్లాగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డివిజన్ లో రోడ్లు పూర్తిగా చెడిపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని, అసలు రామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్ల లో 33 వ డివిజన్ ఉందా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. పరుశురాం నగర్ లో కూడా చిన్న చిన్న రోడ్లు 14-5-448 నుండి 14-5-471 వరకు 14-5-17 నుండి 14-5-59 వరకు రోడ్డు వేయాలని పేర్కొన్నారు. 5-ఇంక్లైన్ సమీపంలోని మజీద్ కాంప్లెక్స్ సమీపంలోని పోచమ్మ గుడి ప్రక్కన శిధిలావస్థకు చేరిన కల్వర్టును త్వరితగతిన పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

చేంజ్ మేకర్స్ కాన్ క్లేవ్ కు కొత్తపల్లి మున్సిపాలిటీ ఎంపిక

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) :

2021 నుండి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సిఎస్ఇ మొహ సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హెూక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రెటరీ, నేషనల్ మిషన్ డైరెక్టర్ డా.రూపామిశ్రా చేతుల మీదుగా కొత్తపల్లి మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కి అవార్డు అందుకున్నారు. కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ రుద్ర రాజు , మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, వార్డ్ కౌన్సిలర్స్ తెలిపారు. ఈ అవార్డులు భారతదేశంలోని 100 మున్సిపాలిటీలకు రావడం జరిగిందని, పట్టణానికి గతంలో జాతీయస్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు, ఓడీఎఫ్ రెండు సార్లు, రాష్ట్ర స్థాయి లో కూడ అవార్డ్స్ రావడం జరిగింది. కొత్తపల్లి పట్టణ ప్రజల భాగస్వామ్యంతోని ఈ అవార్డులు రావడం జరిగింది. ఇకపైన పట్టణ ప్రజలందరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పాటించి పట్టణానికి శుభ్రముగా ఉంచుకొని మరిన్ని అవార్డులు వచ్చేలా తమ వంతు సహకారం అందించాలని కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ తెలిపారు. ఈ అవార్డు కు ఎంపికైన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్ కి కొత్తపల్లి పట్టణ ప్రజలు, మున్సిపాలిటీ తరుపున అభినందనలు తెలిపారు.

యస్.సి.ఇ.ఆర్.టి.సైన్స్ సెమినార్లో పేపర్ ప్రజెంటేషన్ కు ఎంపికైన పారమిత ఉపాధ్యాయుడు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19 (జనంసాక్షి) :

స్థానిక నగరం లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు యస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణ ఆధ్వర్యంలో 21 డిసెంబర్ 2024 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్లో సెమినార్ పేపర్ను సమర్పించడానికి ఆహ్వానించబడ్డారని పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు తెలిపారు. గణితాన్ని ఆనందదాయకమైన సాహసంగా మార్చడంలో వేద గణితం అనే అంశంపై ఆయన తమ పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. ఈ పరిశోధన పత్రం ప్రాథమికంగా వేద గణితాన్ని గణిత అభ్యాసంలోకి తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించింది. ముఖ్యంగా ఇది విద్యార్థులకు సమస్యలను వేగంగా, సరిగ్గా పరిష్కరించడంలో సహాయపడుతుందని ఫలితంగా విద్యార్థుల విజయావకాశాలను పెంచుతుందని వివరిస్తుందన్నారు. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యస్.సి.ఇ.ఆర్.టి), తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. మొత్తం తెలంగాణ రాష్ట్రం నుండి 31 పేపర్లు సెమినార్ ప్రెజెంటేషన్ కోసం యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఆహ్వానించబడ్డారు. పాఠశాల ఆవిష్కరణల కేంద్రం థీమ్ కింద పేపర్ను సమర్పించడానికి మొత్తం కరీంనగర్ జిల్లా నుండి యస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా ఎంపిక చేయబడిన ఇద్దరు ఉపాధ్యాయులలో లలిత్ మోహన్ సాహు ఒకరు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్లో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అనే అంశంపై యస్.సి.ఇ.ఆర్.టి. లో సాహు ఇప్పటికే రెండు సెమినార్ పేపర్లను సమర్పించారు. అంతేకాకుండా, ఆయన పరిశోధనా పత్రం ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యస్.సి.ఇ.ఆర్.టి) ద్వారా జనవరి 2 నుండి 4, 2025 వరకు యస్.సి.ఇ.ఆర్.టి న్యూ ఢిల్లీలో జరగనున్న యస్.సి.ఇ.ఆర్.టి నేషనల్ కాన్ఫరెన్స్లో ప్రెజెంటేషన్ కోసం ఎంపిక చేయబడింది. పారమిత విద్యాసంస్థలలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన, ఆవిష్కరణ పాఠ్యాంశాలను అమలు చేయడంలో కీలక పాత్ర సాహును తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో కూడా సత్కరించింది. గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డు, మైక్రో ఇన్నోవేషన్ అవార్డ్, గ్లోబల్ టీచర్ అవార్డు, గురు బ్రహ్మ అవార్డు, మెంటర్ ఎక్సలెన్స్ అవార్డు, సావిత్రి బాయి ఫూలే జాతీయ అవార్డును విద్యా రంగంలో ఆయన చేసిన విలువైన సేవలకు గాను అందుకున్నారు. ఈ సెమినార్ కు ఎంపికైన సాహు ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు,వి.యు.యం. ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు,హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఇల్లందు బస్ డిపో సమస్యలపై మంత్రికి వినతి

ఇల్లందు డిసెంబర్ 20(జనంసాక్షి):

ఇల్లందు ఆర్టీసీ డిపోలో ఉన్న సమస్యలపై, కొత్త బస్సుల కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి వినతిపత్రం అందించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.
దీనికిగాను మంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఇల్లందు బస్ డిపోని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మడుగు సాంబమూర్తి మూల మధుకర్, ప్రవీణ్, మాలోత్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (జనంసాక్షి)

మున్సిపల్ పరిధిలలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శానిటేషన్, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పన్నుల వసూళ్లు, అమృత్ పథకం, ఇంజనీరింగ్ పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకం, వీధి లైట్లు, ఇంటింటి చెత్త సేకరణ, అడ్వర్టైజ్మెంట్లపై పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలని తెలిపారు. ఇంటి పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని తెలిపారు. రెగ్యులర్ తో పాటు పెండింగ్ ఏరియర్స్ కూడా వసూలు చేయాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్సుల పన్నులు వసూళ్లు చేయాలన్నారు. నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా నిరంతరం సరఫరా చేయాలనీ తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో పనులు పూర్తిచేసి ఫోటోలు, నిధుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు. అధికారికంగా హోర్డింగ్ ఏర్పాటు చేసినట్లు గమణించామని, వాటిని తొలగించాలని, అడ్వర్టైజ్మెంట్ చార్జీలు వసూలు చేయాలని సూచించారు. అమృత్ పథకం, వివిధ పథకాల క్రింద మంజూరైన పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు శ్రీహరి, స్పందన, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్, మేనేజర్లు, పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

పంబాల కులమును ఎస్సీ' ఏ' కేటగిరీగా ధ్రువీకరించాలి...

వరంగల్ జిల్లా పంబాల కులసంఘం అధ్యక్షుడు రౌతు హరికృష్ణ

వరంగల్ ప్రతినిధి: డిసెంబర్ 19(జనంసాక్షి)

: ఎస్సీ కుల వర్గీకరణలో భాగంగా పంబాల కులమును 'ఏ' కేటగిరీలో నమోదు చేయాలని వరంగల్ కు విచ్చేసిన కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు వరంగల్ జిల్లా పంబాల కులసంఘం అధ్యక్షుడు రౌతు హరికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపతన్ని అధికారులకు అందించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సీ వర్గీకరణ జ్యూడిషల్ కమిషనర్ కు తమ సమస్యలను వెల్లబోసుకున్నట్లు ఆయన అన్నారు. వరంగల్ జిల్లాలోని పంబాల కులస్తులందరం జ్యూడిషియల్ కమిషనర్ ను కలవడం జరిగిందని ఆయన అన్నారు. పంబాలకులాన్ని ధ్రువీకరించి 'ఏ' కేటగిరీకి చెందిన పంబాల కుల ధ్రువీకరణ పత్రంనం మండల తహశీల్దార్ ద్వారా పంబల కులస్తులకు వచ్చే విధంగా సహకరించాలనే వినతిపత్రాన్ని జ్యూడిషియల్ కమిషనర్ కు అందజేయడం జరిగిందన్నారు. పంబాల కులం స్థితి గతులను ప్రభుత్వం పరిశీలించాలని, పంబాల కులస్తులు ప్రభుత్వ ఫలాలపరంగా అత్యంతగా వెనుక బడిపోవడం దురదృష్టకరమని రౌతు హరికృష్ణ ఆవేద నేర్పించారు. పంబాల కులాన్ని ఎస్సీ 'ఏ'గ్రూప్ లో చేర్చి జనాభా ప్రాతిపదికన కాకుండా వెనుక బాటు ప్రాతిపదికన ఎక్కువ రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. 57 ఉప కులాలకు కలిపి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పంబాల కులస్తుల విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి ప్రభుత్వంకి నావంతుగా సూచిస్తానని కమిషనర్ చేర్మెన్ మాపంబాల కులస్తులకు ఇవ్వడంపై నేను హర్షంవ్యక్తం చేస్తున్నానని జిల్లా అధ్యక్షుడు రౌతు హరికృష్ణ అన్నారు. అదేవిధంగా ఎల్లమ్మ కొలుపు పాటలను, ఎల్లమ్మ కొలుపు కథను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లఘు విధంగా కలెక్టర్ కార్యాలయం ముందు పంబాల కులస్తులందరం కలిసి సుతి జమీదక, ఈరకోల, పట్నం పలకతో ఆటపాటలతో కూడిన ప్రదర్శనను నిర్వహించినారు . తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులను రౌతు హరికృష్ణ కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు సుద్దల కుమారస్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బత్తుల పాండు, గడ్డం రాజయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల కమలాకర్, రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజయ్య, రౌతు ఎల్లయ్య, పంబాల కులస్తులు గడ్డం మొగిలి, రౌతు సాయిజగత్ బోడ లింగమూర్తి, పల్లెర్ల భాస్కర్, బోడ చిన్నతిరుపతి, మొగ్గం రఘుపతి,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

మోసం.. 10 ఏళ్ల జైలు 55 వేల జరిమానా విధింపు

నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ వెల్లడి

మక్తల్ డిసెంబర్ 19 (జనంసాక్షి)

మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన నిందితునికి గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు 55 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ పట్టణానికి చెందిన యువతి, ఈడిగ రాజేష్ గౌడ్ వయస్సు 26 సం. లు మక్తల్ అంబేద్కర్ నగర్ కు చెందిన వ్యక్తి నన్ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ అద్దె భవనంలో ఉంటూ సహజీవనం చేస్తూ ఉండేవారిమని కొన్ని రోజుల తర్వాత రాజేష్ గౌడ్ వాల ఇంట్లో పెద్దవాళ్ళు ఒప్పుకుంటాలేరని నన్ను అవాయిడ్ చేస్తూ ఉండి తరుచుగా నన్ను నానా బూతు మాటలు తిడుతూ వేధించినాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి నన్ను శారీరకంగా అనుభవించిన రాజేష్ గౌడ్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలని 2021 ఆగస్టు 28వ తేదీన మక్తల్ పోలీస్ స్టేషన్లో ఆ యువతి ఫిర్యాదు ఇవ్వగా అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేయగా అప్పటి మక్తల్ సీఐ శంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి చార్జిషీట్ కొర్టో నమోదు చేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డిల ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్లు కబీర్, బీమ్ రాజ్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా గురువారం నిందితునిపై నేరం నిరూపన అయినందున జిల్లా జడ్జి తీర్పును వెలువరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ పాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మాయిలను వేధించిన, నేరాలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

మిరప రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

ఉద్యాన శాస్త్రవేత్త నాగరాజు

నడికూడ, డిసెంబర్ 19 (జనంసాక్షి):

నడికుడ మండల కేంద్రంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులకు మిరప తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపైన గురువారం రోజున స్థానిక రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవిఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కత్తుల నాగరాజు మాట్లాడుతూ మిరప తోట సాగు చేసే రైతులు నారుమడి దశ నుండే సమగ్ర యాజమాన్య చర్యలు పాటించాలని తెలిపారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో నల్ల తామర పురుగు ఉధృతి తీవ్రంగా ఉండటం వల్ల ఆకుల కొసలు ఎర్రగా మారి చిగుర్లు ఎండిపోయి, కొమ్మలు ఎండిపోతూ పిందెల మీద కాయ మీద పురుగు గోకినట్లుగా లక్షణాలు కనిపిస్తున్నాయని ఇవన్నీ నల్ల తామర పురుగు వల్ల కలిగిన నష్టమని రైతులకు తెలియజేశారు. ఈ నల్ల తామర పురుగు నివారణకు తోటల్లో ఎకరానికి 40-50 నీలిరంగు జిగురు అట్టలు, పసుపు రంగు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని పొలం చుట్టూ రక్షక పంటగా జొన్న, మొక్కజొన్న పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. బవేరియా బసియానా , లెకానిసీలియం లెకాని అనే జీవ కీటక నాశనలను పిచికారి చేయాలని సూచించారు. సిఫారసు చేయని మందులను పిచికారి చేయకూడదని దీనివల్ల పురుగు చావకుండడం మాత్రమే కాకుండా పురుగుకి నిరోధక శక్తి పెరుగుతుందని అందువల్ల రైతులు ఉద్యాన అధికారుల సూచనల మేరకే సిఫారసు
చేసిన మందులను మాత్రమే, సూచించిన మోతాదుకు మించకుండా పిచికారీ చేస్తేనే, నల్ల తామర, ఇతర రసం పీల్చే పురుగులను సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని తెలియజేశారు. అనంతరం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి వెంకటేశం, ఉద్యాన అధికారులు, రాకేష్, మధులిక, మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు నడికుడ గ్రామంలో ఉన్న నల్లతామర మరియు కొమ్మకుల్లు తెగులు సోకిన మిరప తోటలను సందర్శించి తగిన సూచనలు చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో భద్రత కరువు

ఎస్ఎం కొత్తపెల్లిలో వడ్లకు నిప్పు

లబోదిబో మంటున్న బాధిత రైతు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

వడ్ల కొనుగోలు కేంద్రాల్లో భద్రత కరువైంది.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్కడక్కడ లోటుపాట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.. రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.. రైతులు ఆరబోసిన వడ్లకు ఎలాంటి రక్షణ లేకపోవడం ఆందోళనను కలిగిస్తుంది.. జయశంకర్ జిల్లాలోని ఎస్ఎం కొత్తపల్లిలో బుధవారం రాత్రి ఓ రైతు వడ్లకు నిప్పు పెట్టగా కాలిపోయాయి.. బాధిత రైతు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. వరి పంట దిగుబడుల సీజన్ కావడంతో జిల్లా అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పినప్పటికీ జిల్లాలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులు ఆరబోసిన వరి ధాన్యానికి ఎలాంటి రక్షణ లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి కాపలాదారులు లేకపోవడంతో వడ్లకు భద్రత లేకుండా పోయింది. జయశంకర్ జిల్లాలోని భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలో ఇటీవలె వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మేరకు యాస నర్సయ్య అనే రైతు తన వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. వడ్ల బస్తాలన్నీ కొనుగోలు కేంద్రంలోని దిగుమతి చేయగా బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వడ్ల బస్తాలకు నిప్పు అంటించడంతో సుమారు 20 క్వింటాళ్ల వరకు కాలిపోయి ఎందుకు పనికి రాకుండా పోయాయి. దీంతో బాధిత రైతు గురువారం ఉదయం తన బస్తాలు కాలిపోయిన విషయాన్ని చూసి లబోదిబో మంటూ రోదించాడు. గుర్తు తెలియని వ్యక్తులు తన వడ్లబస్తాలకు నిప్పు పెట్టి కాలబెట్టారని రోదిస్తూ చెప్పాడు. సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి భద్రత కల్పించకపోవడం తోనే తన వడ్లకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారని ఈ విషయంపై అధికారులు విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు నర్సయ్య కోరుతున్నాడు.

అటవీ భూమి సమస్యను పరిష్కరించండి

ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన జడ్చర్ల నియోజకవర్గం లో వెలిసిన ఫతేపూర్ మైసమ్మ దేవాలయం అభివృద్ధికి అటవీ భూమి సమస్య ఆటంకంగా మారిందని, ఆ సమస్యను పరిష్కరించి ఆలయాభివృద్ధికి చేయూతనివ్వాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో అటవీశాఖ, గిరిజనుల మధ్య భూ వివాదాలకు సంబంధించిన అంశంపై చర్చ జరిగిన తరుణంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమి సమస్యను లేవనెత్తారు. నవాబుపేట మండల పరిధిలో ఉన్న ఫతేపూర్ మైసమ్మ ఆలయం అప్పన్నపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటంతో ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం లేకుండా పోతోందని ఆయన సభ దృష్టికి తెచ్చారు. నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకొనే అమ్మవారి ఆలయం అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమిని ఆలయానికి ఇచ్చే విషయంగా డీఎఫ్ఓ ప్రతిపాదనలు కూడా పంపారని, ఇక్కడున్న అటవీ భూమికి బదులుగా మరో ప్రాంతంలో 5 ఎకరాల భూమిని అటవీశాఖకు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ కూడా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ప్రస్తావించారు. మరో ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించే 5 ఎకరాల భూమిని తీసుకొని ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో ఉన్న అటవీభూమిని ఆలయానికి ఇస్తే మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని సభలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అటవీ భూమి సమస్యను పరిష్కరించి ఆలయాభి వృద్ధికి చేయూతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంగా త్రివేణి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బదులిస్తూ, అటవీ భూ వివాదాలు అనేక ప్రాంతాల్లో ఉన్న మాట వాస్తవమేనని, ఆ సమస్య లన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఏనాడు కబ్జాదారునిగా నాకు పేరు లేదు..

నేనెప్పుడూ కార్మికుల పక్షానే ఉంటా

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి)

ఏనాడు కబ్జాదారునిగా తనకు పేరు లేదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు స్పష్టం చేశారు తాను ఎప్పుడు కార్మికుల పక్షానే ఉంటానని అన్నారు.ఈ మేరకు గురువారం ఓ సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక బిసి నాయకునిగా ఇంతవరకు వచ్చాను అంటే అది ప్రజల పుణ్యమే అన్నారు. గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా..ఓం నమః శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైద్రాబాద్ లో తనను కలిసినట్టు చెప్పారు. నమశ్శివాయ ను దగ్గరికి తీయడంలో నా స్వార్థం ఉంది, ఎందుకంటే నమశ్శివాయ కి కేటీఆర్, కేసీఆర్, కవిత దూరం అవుతారు కాబట్టి...అజంజహి గ్రౌండ్ లోని కార్మిక భవనం స్థలం కూడా పరిధిలో లేదు అన్నారు. అజంజహి గ్రౌండ్ లోనీ స్థలాన్ని కొండ మురళీ కబ్జా చేశాడు అని కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు..కార్మిక భవనం స్థలం విషయంలో నాప్రమేయం ఉండదు అన్నారు.అజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తా.. . పేదలను ఆదుకోవడమే తప్ప.., కబ్జాలకు పాల్పడడం కొండ మురళీ చరిత్రలో లేదు...ఆజంజాహి భూముల జోలికి వెళ్లిన వాళ్ళు అందరు నష్టపోయారు.. ..ఆజంజాహి భూస్థలం పేద కార్మికులకే చెందాలి అని కొండా మురళి స్పష్టం చేశారు.

విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం..

ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 19 (జనం సాక్షి)

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు.హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

సుబ్బాయపల్లి ఎస్సీ కాలనీ సందర్శన

హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా
అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్పి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

పర్వతగిరి, డిసెంబర్ 19 (జనంసాక్షి)

వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామపంచాయతీ కార్మికుల మండల జెఎసి అధ్యక్షుడు నకిరేకంటి రామచందర్ ఆధ్వర్యంలో తమ ఉద్యోగాలకు భరోసా కల్పించాలని, జీతాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ అంబేద్కర్ సెంటర్ వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు నకిరేకంటి రామచందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, డిసెంబర్19 (జనంసాక్షి)

ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని భాగ్యనగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్ లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, స్వంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది,,కాలనీవాసులు అడప శ్రీకాంత్, డీఎస్ రాజేశ్వర్, పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
20 డిసెంబర్ 2024

బలగం మొగిలయ్య ఇకలేరు

- అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి
- పలువురు నివాళులు..

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : తెలంగాణ జానపద కళాకారుడు పస్తం మొగిలయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మరణించడంతో సినీ ప్రముఖులు రాజకీయ నాయకులు సంతాపం తెలిపి పలువురు నివాళులు అర్పించారు. వరంగల్ జిల్లా దుగ్గండిమండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య బలగం సినిమా ద్వారా భావోద్వేకమైన పాట పాడి తెలంగాణ ప్రాంత గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా నిలిచిన బలగం సినిమాలో బాలి బాలి, పాట పాడి, అందరినీ ఆకట్టుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య కిడ్నీ సంబంధిత వ్యాధులు గుండె సంబంధిత వ్యాధులు తీవ్రం కావడంతో గురువారం వరంగల్ లోని ప్రభుత్వ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు. దుగ్గొండి మండల కేంద్రంలో మొగిలయ్య పార్థివ దేహానికి పలువురు గాయకులు, బంధువులు, సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు విచ్చేసి నివాళులర్పించారు. మొగులయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య గారి మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కీ) వాయిస్తూ వారి సతీమణి కొమురమ్మ గారు పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్ట లేనివని, తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు.ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మ కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బలగం మొగిలయ్య కుటుంబానికి మంత్రి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

జానపద కళాకారుడు బలగం సినిమాలో పాట పాడి ప్రజల మనసులను గెలుచుకున్న బలగం మొగిలయ్య మృతి చెందడంతో మృతిని కుటుంబానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లు మృతుని కుటుంబానికి 50వేల రూపాయల చొప్పున లక్ష రూపాయలను గురువారం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మృతని భార్యకు అందజేశారు. బలగం సినిమా ద్వారా ప్రజాదారణ పొందిన బలగం మొగిలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి 50 వేల రూపాయలను మృతుని భార్య కొమరమ్మకు అందజేశారు, మరో 50 వేలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశించగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు ఎమ్మెల్యే ఆదేశం మేరకు 50 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నూరు కిరణ్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సమక్షంలో టి-సాట్ స్టాల్ ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : హైదరాబాద్ లో నిర్వహిస్తున్న 37వ బుక్ ఫేయిర్ లో టి-సాట్ స్టాల్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ఘనంగా ప్రారంభించారు. గురువారం సాయంత్రం ఎన్టీయార్ స్టేడియంలో నిర్వహిస్తున్న బుక్ ఫేయిర్‌ను తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్టాల్ విజిట్‌లో భాగంగా టి-సాట్ స్టాల్ సందర్శించి తన వెంట ఉన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో టి-సాట్ స్టాల్ ప్రారంభింపజేసారు. ప్రారంభోత్సవం సందర్భంగా టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందచేశారు. జవహర్ లాల్ నెహ్రూ రచించిన భారత దర్శణం పుస్తకాన్ని సిఎంకు అందజేసి టి-సాట్ స్టాల్ ఏర్పాటు చేసిన ఉద్దేశ్యాన్ని వివరించారు. స్టాల్ లో ఏర్పాటు చేసిన డిజిటల్ స్టాండీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నారు. స్టాల్ లో ప్రసారమౌతున్న టి-సాట్ విద్య, నిపుణ ఛానళ్ల ప్రసారాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 37వ బుక్ ఫేయిర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టి-సాట్ స్టాల్ 10 రోజుల పాటు బుక్ ఫేయిర్ సందర్శించే పుస్తక ప్రియులు, మేధావులు, విద్యా వేత్తలకు టి-సాట్ అందించే సేవలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఏర్పడుతుంది. టి-సాట్ స్టాల్ విద్య, నిపుణ ఛానళ్లకు సంబంధించి ప్రసార వివరాల కరపత్రాలు, బ్రోచర్, ప్రసారాలు వీక్షించేందుకు అవసర మయ్యే సాంకేతిక వివరాలు తెలియజేసే విధంగా టి-సాట్ సిబ్బంది వివరించనున్నారు. తొలిసారిగా స్టాల్ ఏర్పాటు చేసే అవకాశం కల్పించిన నిర్వాహకులకు సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

నీ పాట తెలంగాణ బలగాన్నీ మళ్లీ చాటింది : కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 19 (జనంసాక్షి) : ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. 'నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి' అని ట్వీట్ చేశారు.

విద్యార్థికి గాయాల ఘటనలో ప్రిన్సిపాల్ సస్పెన్షన్

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.

కాంగ్రెస్ వల్ల క్వశ్చన్ అవర్ అర్థమే మారిపోయింది

- మంత్రులే ప్రశ్నలు అడుగుతున్నారు
- కొత్త సంస్కృతిని తీసుకరావొద్దు : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. అయితే ఏ హోదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అతిఎక్కువ పాలించింది కాంగ్రెస్ పార్టీ. నేడు మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే నన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందే, తాము ఏం చేశామో చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు.

వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి

- వాళ్లది రెక్కాడితే డొక్కాడని పరిస్థితి
- వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి
- కరీంనగర్ సీపీ, మున్సిపల్ కమిషనర్లను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : కరీంనగర్ లో వీధి వ్యాపారులను వేధిస్తున్నారని పేర్కొంటూ ఈరోజు పెద్ద ఎత్తున వీధి వ్యాపారులు ధర్నా చేయడంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో బిజీబిజీగా కేంద్ర మంత్రి ఉన్నారు. అయితే వీధి వ్యాపారుల ధర్నా చేస్తున్న విషయాన్ని స్థానిక బీజేపీ నేతలు ఆయన ద్రుష్టికి తీసుకొచ్చిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు ఫోన్ చేశారు. పొట్ట కూటి కోసం వీదుల్లో వ్యాపారం చేసుకుంటున్న వాళ్ల వస్తువులను స్వాధీనం చేసుకుంటూ, ఫైన్లు వేస్తూ ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి ద్రుష్టికి తీసుకొచ్చారు. "వాళ్లంతా రెక్కాడితే డొక్కాడనోళ్లు. ఫైన్ల పేరుతో వేధించకండి. వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి. మానవతా ద్రుక్పథంతో వ్యవహరించి వాళ్లతో సామరస్యపూర్వకంగా మెలగండి"అని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని కోరారు.

భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్ఎస్ నోటీసులు

హైదరాబాద్,డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొ త్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో

రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

హాస్టల్ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి) : ప్రయివేటు హాస్టల్స్ తప్పని సరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ప్రవైట్ హాస్టల్స్ యజమానులకు సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా హనుమకొండ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రైవేట్ హాస్టల్స్ యజమానులతో స్థానిక భీమారంలోని శుభం కళ్యాణ వేదిక లో సిపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ యాజమాన్యం తీసుకోవల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు ఇందులో ప్రధానంగా హాస్టల్ వచ్చి పోయే వారి వివరాలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవాలని, అలాగే హాస్టల్ వుండే వారి దినచర్య పై నజర్ పెట్టాలని. రాత్రి సమయాయాల్లో వారిని బయటికి వెళ్లేందుకు అనుమతించవద్దని, వీరి కోసం వచ్చే వారి గురించి తగిన సమాచారం తీసుకోవాలని. స్థానిక పోలీసుల సహకారం తీసుకోనే విధంగా యాజమాన్యం ఈనెల 31 తారీకు లో తగు చర్యలు తీసుకోవాలని, జనవరి నుండి హాస్టల్స్ ముమ్మరంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని. సూచనలు పాటించని హాస్టల్స్ పైచర్యలు తీసుకోబడుతాయని సిసి తెలిపారు. ఈ కార్యక్రమం ఎ. ఎస్. పి భట్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సతీష్, రవి కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రీడలు

హైదరాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : టీఎన్జీఎస్ సెంట్రల్ యూనియన్, అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆట పోటీల భాగంగా గురువారం పురుషులకు, మహిళల ఇండోర్ ఆట పోటీలకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగ్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి డా.ముజీబ్ ప్రారంభించారు. గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్, కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, నాయకులు ముహమ్మద్ నాజిర్, బోలిగిద్ద శంకర్, రంగారెడ్డి అధ్యక్షులు లక్ష్మణ్, సిటీ యూనిట్ కార్యదర్శి హరికృష్ణ, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యురాలు జానకి, ప్రత్యేక ఆహ్వానితులు సీమ ముజీబ్ పాల్గొన్నారు. గురు వారం నిర్వహించిన మహిళల ఆట పోటీలలో క్యారమ్స్, చెస్, షటిల్ పోటీలు జరిగాయి. స్వామి నాథన్ క్రికెట్ మెమోరి యల్ టోర్నమెంట్ భాగంగా మూడో రోజు డెంటల్ జట్టు పై సి.ఆర్.ఓ జట్టు, ఇరిగేషన్ జట్టు పై డీఈఓ జట్టు, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ పై హైదరాబాద్ యూత్ ఫోర్స్ జట్టు,

ఐ.జి.జట్టు పై సి.టి.ఓ.జట్టు, ఎక్సైజ్ జట్టుపై అగ్రికల్చర్ యూనివర్సిటీ జట్టు, గాంధీ ఆసుపత్రి జట్టు పై సెంట్రల్ సెంట్రల్ లైబ్రరీ జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సభ్యులు కేఆర్ రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, ఖాలిద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర,ముఖిమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు, గీతా సింగ్, సుజాత, మొహమ్మద్ వహీద్ పాల్గొన్నారు. ఆట పోటీల కార్యక్రమం విచ్చేసిన ఉద్యోగులందరికీ భోజన సదుపాయాలు కల్పించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370